జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

MAM (మెంబర్‌షిప్ అడ్వకేట్స్ మీడియా)
సహకారంతో బహుజన
రాజ్యాధికారం సాధిద్దాం
శివ భాగ్య రావు బహుజన IRS-VRS
నేషనల్ కన్వీనర్
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

సంపుటి 15 సంచిక 145 విశాఖపట్నం | శనివారం 28 జనవరి 2023 | 8 పేజీలు | వెల : 5.00

## సీనియర్ నటి జమున మృతి..

### కేసీఆర్, జగన్ సంతాపం



హైదరాబాద్: టాలీవుడ్ సీనియర్ నటి జమున (86) నిన్న ఉదయం కన్నుమూశారు. హైదరాబాద్ లోని స్వగృహంలో ఆమె తుదిశ్వాస విడిచారు. తెలుగు, తమిళం, కన్నడ, హిందీ సినిమాల్లో నటించిన ఆమె.. పుట్టిల్లు సినిమాతో తెరంగేట్రం చేశారు. ఇక జమున మృతి పట్ల తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేసీఆర్, జగన్ సంతాపం తెలిపారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమ మొదటితరం నటీమణుల్లో అగ్రకథానాయకిగా వెలుగొంది తెలుగు వారి హృదయాల్లో చెరగని ముద్రవేసుకున్న జమున మృతి చెందడం బాధాకరమన్నారు. ఆవిడ మృతి తెలుగు చిత్ర పరిశ్రమకు తీరని లోటన్నారు. జమున కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### పూర్తిస్థాయిలో మార్చి 1 నుంచి...

## ఫ్యామిలీ డాక్టర్: జగన్



తాడేపల్లి: ఎపిలో మార్చి 1 నుంచి పూర్తిస్థాయిలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలు చేయాలని అధికారులను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖపై శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో ఆయన సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సీం జగన్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మార్చి 1వ తేదీ నుంచే.. గోరుముద్దలో భాగంగా వారానికి మూడుసార్లు పిల్లలకు రాగిమాల్ట్ పంపిణీ ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అదే రోజు నుంచి ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఆస్పత్రుల సందర్శన ప్రారంభించాలన్నారు. అప్పటికే ఉన్న, కొత్తగా నిర్మిస్తున్న అన్ని బోధనాసుపత్రుల్లో క్యాన్సర్ నివారణా పరికరాలు, చికిత్సలతోపాటు, కాథ్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో మంత్రి విడదల రజిని, ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## లోకేష్ 'యువగళం' పాదయాత్ర ప్రారంభం



చిత్తూరు: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్ర ప్రారంభమైంది. శుక్రవారం ఉదయం కుప్పంలో 'యువగళం' పాదయాత్రను లోకేష్ మొదలుపెట్టారు. ముందుగా వరదరాజులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆపై హెబ్రాన్ హౌస్ ఆఫ్ వర్షిప్ చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు. లోకేష్ పాదయాత్రకు సంఘీభావం తెలిపేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు కుప్పంకు తరలివచ్చారు. దీంతో పసుపు జెండాలు, టీడీపీ శ్రేణులతో కుప్పం సందడిగా మారిపోయింది. జై యువగళం అంటూ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు.

## భారత్ జోడో యాత్ర తాత్కాలికంగా నిలిపివేత..

### రాహుల్‌గాంధీ వెల్లడి




ఢిల్లీ: భారత్ జోడో యాత్ర ఈ రోజు తాత్కాలికంగా నిలిపేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ శుక్రవారం ప్రకటించారు. తన యాత్రకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు కల్పించడంలో పోలీసులు దురదృష్టవశాత్తు పూర్తిగా విఫలం అయ్యారని తెలిపారు. తన పాదయాత్రలో దూసుకొస్తున్న జన సమూహాన్ని నియంత్రించడానికి అవసరమైన పోలీసులు ఎక్కడా కనిపించడం లేదని మీడియాకు చెప్పారు.నా భారత్ జోడో యాత్రకు భద్రత కల్పించాల్సిన బాధ్యత జమ్ముకశ్మీర్ అధికార యంత్రాంగానిదే. జోడో యాత్ర కొనసాగే మిగతా రోజుల్లో భద్రత కల్పిస్తారని నేను ఆశాభావంతో ఉన్నా- అని రాహుల్ గాంధీ చెప్పారు. సెప్టెంబర్‌లో కన్యాకుమారిలో భారత్ జోడో యాత్ర ప్రారంభించిన రాహుల్ గాంధీ పాదయాత్ర ఈ నెల 30న శ్రీనగర్‌లో ముగియనున్నది. నేను ఈ రోజు నా పాదయాత్ర నిలిపేస్తున్నా. నా భద్రతా సిబ్బందికి వ్యతిరేకంగా ముందుకెళ్లలేను అని రాహుల్ గాంధీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరామ్ రమేశ్ మాట్లాడుతూ.. జమ్ముకశ్మీర్ అధికార యంత్రాంగంతో రాహుల్ గాంధీ భద్రతా సిబ్బంది చర్చలు జరుపుతున్నది. మిగతా కొన్ని రోజులు భారత్ జోడో యాత్ర సజావుగా సాగేందుకు తీసుకునే చర్యలపై చర్చిస్తున్నది. అని అన్నారు.

## విద్యార్థులు తమ సామర్థ్యంపై విశ్వాసం ఉంచాలి: మోడీ



న్యూఢిల్లీ : విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాలపై విశ్వాసం ఉంచాలని ప్రధాని మోడీ విద్యార్థులకు సూచించారు. ఎలక్ట్రానిక్ పరికరాల (గాడ్జెట్స్) కన్నా మీరు సమర్థవంతులని.. వాటిని తెలివిగా, స్మార్ట్‌గా వినియోగించాలని అన్నారు. శుక్రవారం నిర్వహించిన "పరిక్షా పే చర్చ" కార్యక్రమంలో ప్రధాని మోడీ విద్యార్థులతో మాట్లాడారు. భారతదేశంలోని ప్రజలు సగటున ఆరుగంటలపాటు ఎలక్ట్రానిక్ పరికారాలను చూస్తున్నారని.. ఇది ఆందోళనకరమైన అంశమని అన్నారు. దేవుడు మనకు అపారమైన సామర్థ్యంతో పాటు స్వతంత్రతను, స్వేచ్ఛను, వ్యక్తిత్వాన్ని ఇచ్చాడని.. అలాంటప్పుడు గాడ్జెట్స్‌కి ఎందుకు బానిసలం కావాలని ప్రశ్నించారు. సగటున ఆరుగంటల పాటు గాడ్జెట్స్ వినియోగం తయారీ దారులకు ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు. ఇది ప్రజల సృజనాత్మకతను అడ్డుకుంటుందని అన్నారు. పరీక్షల్లో మాస్‌కాపీయింగ్‌కి పాల్పడటం, చీటింగ్ చేయడం వంటి వాటి గురించి కూడా ప్రస్తావించారు. కాలం మారుతున్నదని... అడుగడుగునా పరీక్షలను రాయాల్సివుంటుందని, చీటింగ్‌తో ఒకటి రెండు పరీక్షల్లో విజయం సాధించవచ్చు కానీ, జీవితంలో ఎప్పటికీ ఉత్తీర్ణత సాధించలేరని అన్నారు. విద్యార్థులు తమ సామర్థ్యాన్ని ఎప్పుడూ తక్కువ అంచనా వేయకూడదని చెప్పారు. ప్రతి ఒక్కరిలోనూ నైపుణ్యాలు ఉంటాయని... వాటిగురించి తెలుసుకోవాలని అన్నారు.

## ఇద్దరు హైకోర్టు న్యాయయూర్తుల ప్రమాణం




అమరావతి : ఎపి హైకోర్టు నూతన న్యాయమూర్తులుగా జస్టిస్ జ్యోతిర్మయి, జస్టిస్ గోపాలకఅష్ణలు ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా వీరిచే శుక్రవారం ప్రమాణస్వీకారం చేయించారు. కోర్టు ప్రారంభం కంటే ముందు మొదటి కోర్టులో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం హైకోర్టులో 30 మంది న్యాయమూర్తులు సేవలందిస్తున్నారు.నూతన న్యాయమూర్తుల రాకతో వీరి సంఖ్య 32 కు చేరుకుంది. ఈనెల 10వ తేదీన వీరి పేర్లను కొలిజీయం సిఫార్సు చేయగా తాజాగా రాష్ట్రపతి ఆమోదముద్ర వేయడంతో శుక్రవారం ఇద్దరు న్యాయమూర్తులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి న్యాయమూర్తులు, న్యాయవాదులు హాజరయ్యారు.

## నేడు విశాఖకు జగన్



విశాఖ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేడు విశాఖలో పర్యటించనున్నారు. ఈ నెల 28న ఉదయం 9.15 గంటలకు సీఎం జగన్ తాడేపల్లి నివాసం నుంచి విశాఖకు బయలుదేరనున్నారు. ఉదయం 10.30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా చినముషిడివాడలోని శ్రీ శారదా పీఠానికి ఉదయం 11 గంటలకు చేరుకుని వార్షికోత్సవ కార్యక్రమాలలో ఆయన పాల్గొంటారు. మధ్యాహ్నం 12.30 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి అక్కయ్యపాలెం సాగరమాల కన్వెన్షన్ హాల్‌కు సీఎం జగన్ చేరుకుంటారు. అక్కడ అనకాపల్లి ఎంపీ బి.సత్యవతి కుమారుడు డాక్టర్ యశ్వంత్, డాక్టర్ లీలా స్రవంతి దంపతులను ఆశీర్వంచనున్నారు.మధ్యాహ్నం 1.30 గంటలకు రుషికొండ ఐటీ పార్క్ వద్ద గల విశాఖ ఎంపీ ఎం.వి.వి.సత్యనారాయణ నివాసానికి సీఎం జగన్ వెళతారు. ఎంపీ కుమారుడు శరత్ చౌదరి, జ్ఞానిత దంపతులకు శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదించనున్నారు. అక్కడి నుంచి మధ్యాహ్నం 1.55 గంటలకు ఐపీఎస్ అధికారి విద్యాసాగర్ నాయుడు, భవ్య దంపతులను వారి నివాసంలో సీఎం జగన్ ఆశీర్వదిస్తారు. అనంతరం విశాఖ పర్యటనను ముగించుకుని సీఎం అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 4 గంటలకు తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

## నందమూరి తారకరత్నకు గుండెపోటు



కుప్పం (చిత్తూరు) : నందమూరి తారకరత్న గుండెపోటు గురైయ్యారు. ఆసుపత్రికి తరలించి వెంటనే చికిత్స చేశారు. దీనిలో భాగంగా తారకరత్న గుండెలో స్టెంట్ వేసినట్టు వైద్యులు తెలిపారు. దీంతో ప్రస్తుత ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందంటున్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర కుప్పంలో శుక్రవారం ప్రారంభమైన సంగతి విదితమే. ఈ పాదయాత్రలో పాల్గొన్న నందమూరి తారకరత్న తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. నారా లోకేష్ లక్ష్మీపురం శ్రీవరదరాజస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలతో పాదయాత్రను ప్రారంభించారు. అనంతరం కొద్దిదూరం నడిచిన తరువాత.. అక్కడ మసీదులో ప్రార్థనల్లో పాల్గొన్నారు. తారకరత్న కూడా లోకేష్ వెంట మసీదులోకి వెళ్లి ప్రార్థనలు చేశారు. బయటకు వచ్చిన సమయంలో అకస్మాత్తుగా స్పృహతప్పిపడిపోయారు. వెంటనే తారకరత్నను కుప్పం కేసీ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం పిఈఎస్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే నందమూరి బాలకృష్ణ ఆస్పత్రికి చేరుకున్నారు.

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
ఆహ్వానం
డాక్టర్ బి ఆర్ అంబేడ్కర్ తొలి పత్రిక మూక్ నాయక్ ను స్థాపించి 102 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా
అంశం : దేశ వ్యాప్తంగా ఉన్న బహుజన మీడియా ఓనర్లకు మూక్ నాయక్ మీడియా పురస్కార్
దేశ వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ & ప్రింట్, యూట్యూబ్, సోషల్ మీడియాలలో ఉన్న బహుజన ఓనర్లకు జరప తలపెట్టిన అభినందన కార్యక్రమానికి
ముఖ్య అతిథులు
డా.భీమారావ్ యశ్వంత్ అంబేడ్కర్ : నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్,ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా అండ్ నేషనల్ ప్రెసిడెంట్ ,సమతా సైనిక్ దళ్
కెప్టెన్ ప్రవీణ్ నిఖాడె: ట్రస్టీ ఫర్ ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా
డా.జేబీ రాజు IIS-vrs : నేషనల్ ప్రెసిడెంట్ (PARS)
బహుజన్ మీడియా ఓనర్లు సంప్రదించాల్సిన ఫోన్ నం.
శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ (PARS) 9849170810
నమ్మి అప్పారావు యాదవ్ ఏపీ స్టేట్ కోఆర్డినేటర్ (PARS) 9440137451
బురాన్ ప్రభాకర్, మాస్టర్ కీ టీవీ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ (PARS) 9347970131
గురజాల శ్రీనివాస్ మాస్టర్ కీ టీవీ ఏపీ స్టేట్ ఇంచార్జ్ (PARS) 9441503772
ఆఫీస్ ఫోన్ నం.7660027683
Please Contact on or before 25th January with Profile
Time : 10.30AM To 5.30PM
Date : 31st January 2023
Venue: Dicci Office 4rth Floor Samrat Complex,Opp.AG Office Hyderabad



మీ
డాక్టర్ కటికల శివభాగ్యారావు బహుజన్, IRS-vrs
PARS నేషనల్ కన్వీనర్

# ఆద్యంతం ఆసక్తికరంగా సాగిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు



చీరాల, జనవరి 27, ప్రజాపాలన : గణతంత్ర దినోత్సవం సందర్భంగా, చీరాల డి ఎస్ ఎ రోటరీ ఇండోర్ స్టేడియంలో కిరణ్‌కుమార్, షాహి ద్ ఆధ్వర్యంలో, చీరాల నియోజకవర్గస్థాయి ఇన్విటేషన్ టీమ్స్‌లతో, నిర్వహించిన నాన్ మెడలిస్ట్ మెన్ డబుల్స్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్న మెం ట్ పోటీలు ఆద్యంతం ఆసక్తికరంగా సాగాయి. ఈ టోర్నీలో 32టీమ్స్ పాల్గొనగా, మొదటి రౌండ్ లీగ్, తర్వాత ఫైనల్ వరకు నాకౌట్ పద్ధతి లో పోటీలు నిర్వహించారు. పోటా పోటీగా జరిగిన మ్యాచ్ లలో, మొదటి బహుమతి చిలకలూరి పేట కు చెందిన, ఖాదర్ మస్తాన్ అండ్ హర్ష టీమ్, రెండవ బహుమతి చీరాల కు చెందిన హేమంత్ అండ్ ఆకాష్ టీమ్, మూడవ బహుమతి చీరాల క్రీడాకారులు కోటా తేజ రాజ్ అండ్ షారిక టీమ్, నాలుగవ బహుమతి మార్టూరు క్రీడాకారులు బాజి అండ్ నజీర్ టీమ్ లు గెలుపొందాయి. విజేతలైన టీమ్ లకు నగదు బహుమతితో పాటు, మెమొం టో లను నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు కిరణ్ మాట్లాడుతూ, క్రీడల ద్వారా యువకులలో క్రీడా నైపుణ్యం పెంచడం, ఆరోగ్య రక్షణ కు, ఇటువంటి టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నామ న్నారు. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారులు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు హుమయున్ కబీర్, కారంచేడుకు చెందిన కిరణ్, ప్రముఖ మోడల్, టీవి సీరియల్ నటుడు రిషి, టోర్నీ రిఫరీ గాస్పర్, ఆజాద్, కృష్ణా రెడ్డి, దంత వైద్యులు బ్లెసీ అబ్రహాం తదితరులు పోటీలను పర్యవేక్షించారు. ఈ టోర్నమెంట్ లో చీరాల, కారంచేడు ,చిన్న గంజాం,మార్టూరు,చిలకలూరిపేట,బాపట్ల కు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. హాజరైన క్రీడాకారులు వారి సహాయకుల కు ఇటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. పోటీలను వీక్షించేందు కు, పెద్ద సంఖ్యలో చీరాల పరిసర ప్రాంత క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవల అవార్డు పొందిన డాల్ఫిన్ శ్రీనుకు అభినందనల వెల్లువ




చీరాల, జనవరి 27, ప్రజాపాలన : చీరాల వాసులకు చిర పరిచితులు, ఇంటిలిజెన్స్ ఎస్ఐ గా చేస్తున్న జి. శ్రీని వాసరావు (డాల్ఫిన్ శ్రీను) ఉత్తమ సేవలకు జిల్లా కలెక్టర్,ఎస్పీల చేతులమీదుగా అవార్డు అందుకోవడం పట్ల, ఆయా రంగాల ప్రముఖులు అభినందనలు తెలియజేశారు. చీరాల, పర్చూరు నియోజకవర్గాల్లో ప్రజలందరకు ఆత్మీయుడిగా, ఉత్తమ పోలీస్ గా ఆయన అందించిన సేవలకు,అవార్డు దక్కడం ఆనందం గా ఉందని పలువురు హర్షం వ్యక్తం చేశారు. శాలి వాహన (కుమ్మరి ) సంఘీయులు ఆనందంతో స్వీట్లు పంచిపెట్టారు.

## ఘనంగా ఎలక్ట్రీషియన్ డే..





వీలేరు: వీలేరు పట్టణం లోని బహుజన సంక్షేమ సంఘం కార్యాలయంలో బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎ.బలరాం అధ్యక్షతన ఎలక్ట్రాషీయన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ థామస్ అల్వా ఎడిసన్ బల్బ్ ను కనుగొన్న రోజు నీ ప్రతి సంవత్సరం ఎలక్ట్రాషీయన్ డే గా జరుపుకుంటున్నామని అన్నారు. అదే విధం గా ప్రభుత్వం ఎలక్ట్రాషీయన్స్ క్షు గతంలో మాదిరి గా ట్యూల్ కిట్స్ అందజేయాలి,భవన నిర్మాణ కార్మికుల బోర్డు నుండి అర్హులైన కార్మికులందరికీ సంక్షేమ పథకాలు గతంలో మాదిరిగా అందించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా య్యునియాన్ లో గతంలో కొన్ని సంవత్సరాలు గా విశిష్ట సేవలు అందించిన వారికి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి అఫీజుల్లా,జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ప్రభాకర్ రాజు,జిల్లా కార్యదర్శి యస్.రస్సుల్,జిల్లా కోశాధికారి ఎన్టీఆర్ నఫీస్,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ యస్.మహబూబ్ భాషా,పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు యం.రాజేంద్ర ప్రసాద్,పులి చెర్ల మండల నాయకులు యస్.రవి,రొంపిచెర్ల మండల నాయకులు లక్ష్మమ్మయ్య నాయకులు రహంతుల్లా,శ్రీరాములు,సయ్యద్ భాషా,కమలుధిన్,శ్రీ నివాసులు,సమీర్,సుహేల్,యాషీన్ తదితరలు పాల్గొన్నారు.

## పేదల జీవన ప్రమాణాల పెంపుదలకు కృషి: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



హైదరాబాద్: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పేదల జీవన ప్రమాణాల పెంపుదలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తున్నట్లు ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. శుక్రవారం 23 వ డివిజన్ 93 వ వార్డు సచివాలయం పరిధిలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ డివిజన్ ఇంఛార్జి ఆత్మకూరు సుబ్బారావు, కోఆర్డినేటర్ ఒగ్గు విక్కీతో కలిసి ఆయన పాల్గొన్నారు. సూర్యనారాయణ రావు వీధిలో విస్తృతంగా పర్యటించి 194 ఇళ్లను సందర్శించారు. అన్ని వర్గాల ప్రజలతో మమేకమై పాదయాత్ర కొనసాగించారు. డాక్టర్లు, లాయర్లు, వ్యాపారస్తులు ఇలా అన్ని వర్గాల నుంచి సలహాలు, సూచనలను స్వీకరించారు. వీటన్నింటిపై యాక్టన్ టేకెన్ రిపోర్టును సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని మల్లాది విష్ణు తెలిపారు. మెరుగైన పాలనకు ఈ విధానం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి గ్రీవెన్స్ స్వీకరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి ఆదేశించారు. పాలన వికేంద్రీకరణలో భాగంగా మూడు ప్రాంతాల సమగ్రాభివృద్ధి దిశగా ఈ ప్రభుత్వం అడుగులు వేస్తుంటే మూడు రాష్ట్రాల పేరిట ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని నిప్పులు చెరిగారు. ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలను ఇకనైనా పవన్ మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, నాయకులు చల్లా సుధాకర్, వెన్నం రత్నారావు, పసుమర్తి రాజేష్, ఆత్మకూరి వెంకట అప్పారావు, గాజుల శేషష్ణ, చాందిని, ఇతర నాయకులు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ హిమాన్సు శుక్లా ఆధ్వర్యంలో ఘనంగా 74 వ గణతంత్ర దినోత్సవం

**419 మందికి ప్రశంసా పత్రాలు బహుకరణ**



అమలాపురం జనవరి 26 ప్రజాపాలన ప్రతినిధి. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం లో గురువారం స్థానిక జి ఎం సి బాలయోగి క్రీడా ప్రాంగణం నందు 74వ గణతంత్ర దినోత్సవ వేడుక లను జిల్లా యంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వేచ్ఛా భారతంలోని ప్రతి పౌరునికి స్వేచ్ఛా యుతమైన జీవనాన్నివ్వాలన్న ఉద్దేశ్యంతో రాజ్యాంగ రచన జరి గిందని జిల్లా కలెక్టర్ హిమాన్స్న శుక్లా అన్నారు. భారత స్వాతంత్ర్యానికి పూర్వం ఉన్న బ్రిటీషు రాజ్యాంగం లోపభూ యిష్టంగా ఉందన్న నేతల అభిప్రా యం మరియు స్వాతంత్ర్య సము పార్జన అనంతరం మన దేశానికి పటిష్టమైన రాజ్యాంగ%శీ% ఉండాలని సంకల్పంతో నూతన రాజ్యాంగ రచనకు సన్నాహాలు ప్రారంభి%శీ%చి. రాజ్యాంగ ముసాయిదాను రూపొం దించటానికి రాజ్యాంగ సభ ఒక కమిటీని నియమించిందన్నారు. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమో దించారన్నారు. 1950 జనవరి 26 నుండి రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. భారతదేశం ఒక సర్వసత్తాక సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యం' అని రాజ్యాంగ ఉపోద్ఘాతం తెలుపు తుందన్నారు ఎలాంటి వివక్షలు లేకుండా సాంఘిక, ఆర్థిక, రాజకీయ తదితర రంగాలలో సమానత్వం, న్యాయం, స్వాతంత్ర్యం సమ కూర్చడం రాజ్యాంగ లక్షణమన్నారు తొలుతగా బాలయోగి క్రీడా ప్రాంగణం నందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తొలుతగా పోలీస్ ,ఎన్. సి.సి క్యాడెట్ల సాంప్రదాయ కవాతు గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు తదుపరి జిల్లా అభివృద్ధి మరియు సంక్షేమంపై ప్రగతి సందేశాన్ని వివరించారు. తదుపరి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతి ప్రదర్శనలు పలువురిని విశేషంగా ఆహుతు లందరినీ అలరించాయి. .10 ప్రభుత్వ శాఖలకు సంబంధించి శకటాలను ప్రద ర్శించగా శకటాల ప్రదర్శనలో గృహ నిర్మాణ సంస్థ ప్రథమ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వితీయ ,జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ శకటం తృతీయ స్థానంలో నిలిచాయన్నారు . విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన 419 మందికి ప్రశంసా పత్రాలు బహుకరించామన్నారు సాంస్కృతిక కార్యక్రమాలలో ఆదిత్య స్కూల్ అమలాపురం మొదటి స్థానంలో నిలిచి రూ 30 వేల నగదు బహుమతిని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సూర్య నగర్ విద్యార్థులు రెండో స్థానంలో నిలిచి రూ 20,000 నగదు బహుమతిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతలంక విద్యార్థులు మూడో స్థానంలో రూ 10,000 నగదు బహుమతిని గెలుచుకు న్నారన్నారు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న పాఠశాలలకు రూ 5000 ప్రోత్సాహక నగదు బహుమతులను అందించామన్నారు. మల్ల కంభం ప్రదర్శించిన జడ్పిహెచ్ఎస్ విశ్వేశ్వ రాయపురం విద్యార్థుల ప్రతిభను గుర్తించి జిల్లా కలెక్టర్ రూ. 10, 000ల నగదు బహుమతిని జిల్లా కలెక్టర్ అందించారు. వ్యాయామ విద్యపై ప్రత్యేక పాకస్ పెట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రముఖ క్రీడాకారుడు రంకిరెడ్డి సాయిరాజ్ సాత్విక్ ను గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రత్యేకంగా సన్మా నించారు తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ కలెక్టరేట్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పినిపే విశ్వరూప్, స్థానిక పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధ, జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర జిల్లా ఎస్పీ సిహెచ్ సుధీర్ కుమార్ రెడ్డి అదనపు ఎస్పీ కె లతా మాధురి, డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు ఆర్డీవోలు వసంతరాయుడు ఎం ముక్కంటి జిల్లా స్థాయి అధికారులు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రంప యర్రపాలెం కామేష్ మెమోరియల్ లైబ్రరీ కి సామాగ్రి బహుకరణ



గోకవరం ప్రజా పాలన జనవరి 27 గోకవరం మండల రంప యర్రంపాలెం లోకామేష్ మెమోరియల్ లైబ్రరీ కి డాక్టర్ సత్యం అప్పారావు 1 టేబుల్ మరియు 5 కుర్చీలు లైబ్రరీ కి సత్యం వారి కుటుంబ సభ్యులు సత్యం పెద్దబ్బులు, గంగాధర్ మరియు హర్ష తేజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండంట్ బుక్స్ లైబ్రరీ పార్ట్ టైం నిర్వాహకులు తుమ్మల చంటి బాబు కి అందించడం జరిగింది ఈ కార్యక్రమం లో లైబ్రరీ కమిటీ గౌరవ అధ్యక్షులు చిక్కం దొరబాబు మాస్టర్, లైబ్రరీ అధ్యక్షులు పాటి రాజా సభ్యులు పేదిరెడ్ల రాజు మాస్టర్ కాకర విష్ణు చిక్కం రమేష్ ఉంగరాల రాంబాబు చిక్కం సతీష్ జాజుల అవతారం పాల్గొన్నారు

## ప్రారంభమైన జీ తెలుగు స రి గ మ ప ఛాంపియన్‌షిప్

గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి 27,జనవరి 2023: 2022లో స రి గ మ ప – ది సింగింగ్ సూపర్ స్టార్ సూపర్ సక్సెస్తో మరింత ఉత్సాహంగా సరికొత్త సీజన్ స రి గ మ ప ఛాంపియన్షిప్తో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది మీ జీ తెలుగు. ఈసారి స్పెషల్ ఏంటంటే కొత్త కంటెస్టెంట్స్ మధ్య కాకుండా ఇదివరకు సీజన్లలో గెలిచిన ఛాంపియన్స్ మధ్య ఈ ఛాంపియన్షిప్ టైటిల్కోసం పోటీ జరగబోతోంది. తెలుగు రాష్ట్రాల్లోని అత్యంత ప్రతిభావంతులైన గాయకులకు ప్రత్యేక వేదికను అందించాలనే లక్ష్యంతో ప్రారంభిస్తున్నస రి గ మ ప ఛాంపియన్‌షిప్‌లో గత సీజన్‌లలోని విజేతలు, బెస్ట్ ఫెర్ఫామర్స్ ఆరుగురు చొప్పున నాలుగు జట్లుగా తలపడనున్నారు. జనవరి 29 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు కేవలం జీ తెలుగులో మాత్రమే. ఈ సీజన్లో ప్రతి జట్టుకు ఒక మెంటర్ ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించడంపైజీ తెలుగు ఛానెల్ చీఫ్ కంటెంట్ ఆఫీసర్ ఆఫ్ తెలుగు క్లస్టర్ అనురాధ గూడూరు మాట్లాడుతూ, “గత దశాబ్దన్నర కాలంలో స రి గ మ ప విజయవంతంగా లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చే అద్భుతమైన అవకాశాన్నిసృష్టించింది. 2022లో స రి గ మ ప – ది సింగింగ్ సూపర్‌స్టార్ సూపర్ సక్సెస్తో ఆంధ్రప్రదేశ్ %ు%తెలంగాణ వ్యాప్తంగా అశేష అభిమానులను ఆకట్టుకుంది. సంగీత సాయంత్రంతో పాటు ప్రత్యేకమైన విలేకరుల సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించుకున్నాము. తెలుగు ప్రేక్షకుల అభిమానం మాపై ఎల్లప్పుడూ ఇలానే ఉంటుందని ఆశిస్తున్నామన్నారు.”

## డాక్టరేట్ పొందిన తేజకు ప్రశంసల వెల్లువ



చీరాల, జనవరి 27, ప్రజాపాలన : చీరాల వి.ఆర్.ఎస్ అండ్ వై ఆర్ ఎన్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ మన్నేపల్లి బ్రహ్మయ్య కుమారుడు తేజ డాక్టరేట్ పొందటం పట్ల, ప్రశంసలు వెల్లు వెత్తాయి. చీరాల ఎమ్మెల్యే కరణం రామకృష్ణమూర్తి, వైసిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్, వి.ఆర్.ఎస్. అండ్ వై.ఆర్.ఎన్. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అద్దగడ. వేణుగోపాల్, విజ్ఞాన భారతి కళాశాల సెక్రటరీ మేజర్ తోట రోశయ్య తదితర పలువురు ప్రముఖులు, తేజను ప్రత్యేకంగా అభినందించారు. తండ్రికి తగ్గ తనయుడివి అనిపించుకున్నావు అంటూ, ఆయా రంగాల ప్రముఖులు డాక్టర్ తేజ ని అభినందించారు.

## క్రీడలతో పాటు చదువులోనూ రాణించాలి: పేరాల హైస్కూల్ హెచ్ఎం. బి.సాల్మన్ రాజు



చీరాల, జనవరి 27, ప్రజాపాలన : క్రీడలతో పాటు, చదువులోనూ రాణించాలని, పేరాల ఆంధ్ర రత్న మున్సిపల్ హైస్కూల్ హెచ్ఎం. బి. సాల్మన్ రాజు అన్నారు. ఇటీవల రేపల్లెలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో, పేరాల ఆంధ్ర రత్న మున్సిపల్ హై స్కూల్ లో ఏడవ తర గతి చదువుతున్న విద్యార్థి ఇనగంటి రాహుల్, బంగారు పతకం సాధించిన నేపథ్యంలో, పాఠశాలలో శుక్రవారం అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బి. సాల్మన్ రాజు మాట్లాడుతూ, క్రీడలతో పాటు చదువులో కూడా చక్కగా రాణించాలని విద్యార్థుల కు పిలుపునిచ్చారు. వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్. రమణా రావునగదు ప్రోత్సా హకాన్ని అందజేశారు. కార్య క్రమంలో ఉపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్, గాంధీ, పవని భాను చంద్ర మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కొండ్రగుంట గోపాలకృష్ణమూర్తి మృతి పట్ల ఎమ్మెల్యే ఏలూరి దిగ్భ్రాంతి

పర్చూరు, జనవరి 27, ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, చిన్నగంజాం మండలం, చింతగుంపల్లె మాజీసర్పంచ్



కొండ్ర గుంట గోపాలకృష్ణమూర్తి మృతి పట్ల, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం కుటుంబ సభ్యులకు, తెలుగుదేశం పార్టీకి తీరనిలోటు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలిపారు. గ్రామ అభివృద్ధికి కృష్ణమూర్తి విశేష కృషి చేశారని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి చేసిన కృషి మరువలేమని, కార్యకర్తలకు అండగా నిలిచిన నాయకుడని కొనియాడారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ఘనంగా స్నేహ టీవీ మరియు మాస్టర్ కీ టీవీ ఛానల్ డైరీ ఆవిష్కరణ



పార్వతీపురం, ప్రజాపాలన ప్రతినిధి: ఘనంగా స్నేహ టీవీ మరియు మాస్టర్ కీ టీవీ ఛానల్ డైరీ ఆవిష్కరణ పార్వతిపురం మన్యం జిల్లా సీతంపేట సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ( ఐటీడీఏ ) ప్రాజెక్ట్ అధికారిని డాక్టర్ బి నవ్య చేతుల మీదుగా డైరీలు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీతంపేట ఐటిడిఏ పరిధిలో గిరిజనుల కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, గిరిజనులకు త్రాగునీరు, వైద్యం,గృహకల్పన , ఉన్నత చదువుల అభ్యున్నతికై ముఖ్యమంత్రి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని పథకాలు అమలు చేయడంలో ఎటువంటి జాప్యము లేకుండా శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు... ఎక్కడైనా ప్రభుత్వ పథకాలు పట్ల అలసత్వం వహించినట్లు అయినా గిరిజనులకు అందించడంలో ఎటువంటి ఆటంకాలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని స్నేహ టీవీ మాస్టర్ కీ టీవీ పాత్రికేయులను కోరారు ఈ సందర్భంగా సందర్భంగా స్నేహ టీవీ స్టాప్ ను అభినందించారు ఐటీడీఏ ఉద్యోగులందరికీ డైరీలు పంపిణీ చేశారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న కాకుమాను లాజరు బాబు...



పొన్నూరు (ప్రజాపాలన ప్రతినిధి): గత 32 సంవత్సరాల నుండి సోషల్ సర్వీస్ లో అనేక కార్యక్రమాలు చేపడుతూ అశేష ప్రజాభిమానాన్ని పొందిన స్కౌట్ మాస్టర్, హెడ్ మాస్టర్ కాకుమాను లాజరుబాబును రిపబ్లిక్ డే సందర్భంగా విశిష్ట ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించారు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి. గత 32 సంవత్సరాలుగా బాపట్ల, పొన్నూరు మునిసిపల్ హై స్కూల్స్ నుండి నేషనల్ జంభోరీస్ ( 9) తొమ్మిది, నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్స్ (4) నాలుగు, నేషనల్ పెరోల్ లీడర్స్ మీట్స్ (3) మూడు, పల్స్ - పోలియో , జన్మభూమి , పచ్చదనం - పరిశుభ్రత వంటి కార్ర్యమాలు, ఇంకా అనేక సోషల్ సర్వీస్ క్యాంప్స్ , తమ స్కౌట్స్ లో 42 రాష్ట్రపతి, 78 రాజ్య పురస్కార అవార్డులు పొందగలిగే టట్లు తర్ఫీదు ఇచ్చిన, ఇస్తూ వున్న స్కౌట్ మాస్టర్ , హెడ్ మాస్టర్ గా పనిచేయు చున్న కాకుమాను లాజరు బాబు ను గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి చేతుల మీదుగా రిపబ్లిక్ డే విశిష్ట ప్రశంసా పత్రం తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో పలువురు సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి సూర్యచంద్ర జన్మదిన వేడుకలు



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి :జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి పాఠం శెట్టి సూర్యచంద్ర జన్మదిన వేడుకలను గురువారం జగ్గంపేటలో ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ జగ్గంపేట టౌన్ అధ్యక్షులు గవర సుధాకర్ ఆధ్వర్యంలో సూర్యచంద్ర జన్మదిన వేడుకలు సందర్భంగా జగ్గంపేట మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అదేవిధంగా జగ్గంపేట-కాకినాడ రోడ్డులోని లోని సాయిబాబా ఆలయం నందు 200 భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం జగ్గంపేట మెయిన్ రోడ్ పాత పోలీస్ స్టేషన్ ప్రాంగణం వద్ద భారీ బాణసంచా కాలుస్తూ, పాఠం శెట్టి సూర్యచంద్ర, శ్రీదేవి దంపతుల చేతుల మీదుగా భారీ కేకును కట్ చేయించి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున జన సైనికులు హాజరై సూర్యచంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట టౌన్ అధ్యక్షుడు గవర సుధాకర్, వీర మహిళ జగ్గంపేట మండల అధ్యక్షురాలు లక్కపల్లి భవాని జగ్గంపేట మండల అధ్యక్షుడు మరిసే రామకృష్ణ, గండేపల్లి మండల అధ్యక్షుడు వాన శివ, గోకవరం మండల అధ్యక్షుడు మణిరత్నం, పెద్ద ఎత్తున జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంక్రాంతి గ్రామీణ ముగ్గుల పోటీలు



రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: రాజుపాలెం మండలం,అనుపాలెం గ్రామంలో ముగ్గులు వేసిన 41 మందికి గౌ౹౹ జలవనరుల శాఖ మంత్రి వర్యులు శ్రీ అంబటి రాంబాబు గారు పంపించిన బహుమతులను గ్రామ సచివాలయం లో పంపిణీ చేయటం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సానికొమ్ము వెంకట సుబ్బమ్మ శ్రీనివాసరెడ్డి,సచివాలయం కన్వీనర్లు ఆలా బ్రహ్మయ్య,%ా%. వేణుగోపాల్ రెడ్డి,తమ్మిసెట్టీ శ్రీలక్ష్మి, సచివాలయం సిబ్బంది మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కుప్పంలో లోకేష్‌ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా, చిత్తూరు జిల్లా జనవరి 26: జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ కుప్పం నుండి రేపు తలపెట్టనున్న యువ గళం పాదయాత్ర విజయవంతం కావాలని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్ కుప్పంలో నారా లోకేష్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ మా యువనేత నారా లోకేష్ ప్రజా సమస్యలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న రాక్షస పరిపాలనపై ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు రేపు రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ సుపరిపాలన అందించేందుకు బాటలు వేస్తూ నిరుద్యోగ యువతకు అండగా మహిళలకు అండగా విద్యార్థులకు అండగా పేద ప్రజలకు అండగా ఈ పాదయాత్ర సాగుతుందని 400 రోజులు నాలుగు వేల కిలోమీటర్లు కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ఈ పాదయాత్రతో ఎంతో ఉపయోగపడుతుందని ఈ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన పాదయాత్ర పూర్తి చేసి ప్రజలకు అండగా నిలబడతామని తెలియజేశారు.

## ఇంటింటికి జడ్పీటీసీ కార్యక్రమం ప్రారంభం



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి :జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవీ రఘురామ్ ప్రజా సమస్యలను తెలుసుకొని ఆ సమస్యల పరిష్కారం నిమిత్తం, ప్రభుత్వ పథకాలు ఎలా (చేరువవుతున్నాయో) అమలవుతున్నాయో తెలుసుకునే నిమిత్తం ఈరోజు నుండి ఇంటింటికి జడ్పీటీసీ పేరున కార్యక్రమం చేయు నిమిత్తం జడ్పీటీసీ భర్త - వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ ప్రారంభించారు. జగ్గంపేట సచివాలయం 1 పరిధిలో ఈరోజు ప్రారంభించి ఇంటింటికి తిరిగారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ ప్రజలు మాపై నమ్మకంతో అత్యధిక మెజారిటీతో నా శ్రీమతి ఒమ్మి బిందుమాధవిని గెలిపించారని, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు గారి సహకారంతో ఎన్నో ముఖ్యమైన పనులు చేశామని, పలు సమస్యలపై జిల్లా పరిషత్, మండల పరిషత్ సమావేశాలలో సభ దృష్టికి తీసుకు వచ్చి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు, మరింత ప్రజలకు చేరువై ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి, ప్రజలకు మరింత అందుబాటులో ఉండి వారి గడప ముందే పాలనకు ప్రయత్నిస్తున్నామన్నారు, జగన్ గారి నేతృత్వంలో ఇప్పటికే చంటిబాబు గారు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం ఏవిధమైన ఆర్భాటాలు లేకుండా,అతి సామాన్యంగా ప్రజల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా మేము ఈ కార్యక్రమం చేయనున్నామని తెలియజేసారు. ముందుగా జగ్గంపేట పట్టణంలో ఈ కార్యక్రమం చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ఆకుల శ్రీధర్,చెరుకూరి జయరాజు,గొల్లపల్లి శ్రీను, పార్టీ నాయకులు నీలపల్లి అప్పారావు, కిలపర్తి వీరబాబు, కొల్లు ఏసు,ఇసరపు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు



కావలి జనవరి 26 (ప్రజాపాలన): నలంద విద్య సంస్థల డైరెక్టర్ ఎండీ ఫహీమ్ ఆధ్వర్యంలో 74 వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమం నలంద విద్యాలయం లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా నలంద విద్య సంస్థల అధినేత ఎండి మజహర్ పాల్గొని జాతీయ జెండా ను ఆవిష్కరించి జెండా వందన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 74 వ గణతంత్ర దినోత్సవ లో పాల్గొన్నా నలంద ప్రిన్సిపాల్స్ కు లెక్చరర్ లు, టీచర్లు కు విద్యార్థులు కు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.1947 ఆగస్టు 15 న బ్రిటీష్ పాలన నుంచి భారత దేశం విముక్తి చెంది 1950 జనవరి 26 వ తేదీన ఉదయం 10 గంటల సమయంలో అమలులోకి గణతంత్ర దినోత్సవం వచ్చిందని కొనియాడారు. ఎందరో మహానుభావులు పోరాడి ప్రాణ త్యాగాలు చేసి భారత దేశానికి గణతంత్ర దినోత్సవం తీసుకొని వచ్చారని కొనియాడారు.భారత దేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలు లోనికి వచ్చిన రోజుగా జరుపుకుంటారని వివరించారు.భారత దేశ భవిష్యత్తు కు నేటి విద్యార్థులు దేశానికి ఉపయోగపడాలని తెలిపారు. తల్లిదండ్రులు, గురువు దైవం,లను గౌరవించాలని క్రమ శిక్షణ తో అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు.ఆటలు పోటీలో పాల్గొన్న గెలిచిన విద్యార్థులు కు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, జిలానీ బాషా, నాగజోస్నా, షఫీ, మోహతాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## యువగళం విజయవంతం చేయండి

**టిడిపి పార్టీ రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు**



కాకినాడ: ప్రజాపాలన ప్రతినిధి:తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో చేపడుతున్న పాదయాత్రను విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోనే యువతకు భరోసా ఇచ్చేందుకు 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పాదయాత్ర ప్రారంభం అయిందన్నారు. 400 రోజులపాటు నాలుగు వేల కిలోమీటర్ల పాటు సాగే యాత్ర కుప్పం నుండి ప్రారంభమైందన్నారు. 125 కు పైగా నియోజకవర్గాల్లో కొనసాగుతుందన్నారు. వైసిపి ప్రభుత్వం దురాగతాలను అంతమొందించేందుకు, ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం మళ్లీ గాడిని పడాలంటే చంద్రబాబు నాయుడు మళ్లీ సీఎం అవ్వాలని ప్రజలు కూడా కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రంలోనే నిరుద్యోగ యువత తోపాటు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని పాదయాత్రను జయప్రదం చేయాలని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు కోరారు.

## మద్యం మత్తులో ఇద్దరు మృతి



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జనవరి 27 :భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని సప్తగిరి థియేటర్ వెనుక చిట్టీవలస గ్రామం వేలంపేటలో వానపల్లి సతీష్ (39) కూతుళ్లు మద్యం మత్తులో హేరైన్ తాగి ఎన్ ఆర్ ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించినట్టు డాక్టర్లు ధ్రువీకరించినట్టు భీమిలి పోలీసులు తెలిపారు. ఈ ఘటన పై సతీష్ అన్న నరేంద్ర (42) ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి భీమిలి ఎఎస్ఐ రామం కేసు దర్యాప్తు చేస్తున్నట్టు భీమిలి పోలీసులు తెలిపారు.

## తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలి: వాసిరెడ్డి ఏసుదాస్




కాకినాడ ప్రజాపాలన ప్రతినిధి :నారా లోకేష్ పాదయాత్ర కు మద్దతు గా శుక్రవారం కాకినాడ రూరల్ మండలం సర్పవరం జంక్షన్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం స్థానికంగా ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 400 కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం వాసిరెడ్డి ఏసుదాసు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం నిరంకుశ పాలన వ్యతిరేకంగా యువ నాయకుడు నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర విజయానికి ప్రజలంతా ముందుకు రావాలన్నారు. 2024 లో చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు .400 రోజులపాటు నాలుగువేల కిలోమీటర్లలో యువగళం పాదయాత్ర జరుగుతుందన్నారు. 125 నియోజకవర్గాలకు పైగా ఒక్కో నియోజకవర్గానికి మూడు రోజులు చొప్పున జరుగుతున్న పాదయాత్రను ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని ఏసుదాసు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి కాకినాడ రూరల్ మండల అధ్యక్షుడు సీతయ్య దొర, టిడిపి శెట్టిబలిజ రాష్ట్ర డైరెక్టర్ కాకరపల్లి చలపతిరావు, ఎస్సీ సెల్ పార్లమెంటరీ అధ్యక్షుడు కొల్లాబత్తుల అప్పారావు, మాజీ ఎంపీటీసీ వినాయక్, సత్తిబాబు, చౌదరి, పెంకే సత్య నారాయణ, బాబ్జి, గోవింద్, టిడిపి కరప మండల అధ్యక్షుడు దేవు వెంకన్న, నూకరాజు, యజ్జల బాబ్జి, జంక్షన్ బాబ్జి, బొంతు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శనివారం 28, జనవరి 2023

# భరోసా పెంచిన 'భారత్ జోడో'

కాంగ్రెస్ పార్టీ 2022 మే నెలలో ఉదయ్‌పూర్‌లో జరిపిన 'నవ సంకల్ప్ చింతన్ శివిర్' ముగింపు సందేశంలో శ్రీమతి సోనియాగాంధీ మూడుసార్లు దృఢంగా 'వియ్ విల్ ఓవర్ కమ్' (మనం అధిగమిస్తాం) అంటూ నినదించారు. దేశవ్యాప్త పాదయాత్ర నిర్ణయాన్ని కూడా అక్కడే ప్రకటించారు. సెప్టెంబర్ 7న కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకూ 'భారత్ జోడో యాత్ర' స్పష్టమైన సందేశంతో ప్రారంభమైంది. సుమారు 145 రోజుల పాటు కోట్లాది మంది ప్రజల భాగస్వామ్యంతో, 13 రాష్ట్రాల మీదుగా కదం తొక్కుతూ సాగి ఈ నెల 30న తుది గమ్యమైన కశ్మీర్‌కి చేరుతున్నది. కాంగ్రెస్ పార్టీ ఈ యాత్ర చేపట్టినప్పటికీ సిద్ధాంతపరంగా బీజేపీ, ఆరెస్సెస్?లను వ్యతిరేకించే పౌర, ప్రజాస్వామిక, లౌకిక వాద సంస్థలు, మేధావులు, కవులు, కళాకారులు, రాజకీయపక్షాలు, దళిత, గిరిజన, బలహీనవర్గాల సంస్థలు, రైతు, కార్మిక సంస్థలు, సినీ నటులు, క్రీడాకారులు, మాజీ సైనికోద్యోగులు, జర్నలిస్టులు ఈ యాత్రకు దేశవ్యాప్తంగా వెన్నుదన్నుగా నిలిచారు. చేతిలో చేయి, అడుగులో అడుగూ వేసి 'జోడో జోడో భారత్ జోడో' అని నినదిస్తూ సంఘీభావంగా నిలిచారు. భారత్ జోడో యాత్రలో అనేక రాష్ట్రాలకు చెందిన వివిధ వర్గాల ప్రజల్ని నేరుగా కలుసుకోవడం, ప్రజలు చెప్పే మాటలు వినడం, ముఖ్యమైన స్థానిక సమస్యలపైన ప్రత్యేకంగా చర్చలు జరపడం వలన ప్రస్తుత దేశ సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితుల గురించి ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి, యాత్రలో పాల్గొంటున్న ఇతర నాయకులకు, ప్రజాపక్ష మేధావులకు లభించింది. బీజేపీ, ఆరెస్సెస్ అనుసరిస్తున్న మతతత్వ విద్వేష, హింసాయుత భావజాల రాజకీయాలతోపాటు, నిరుద్యోగం, ధరల పెరుగుదల, కొద్దిమంది పెట్టుబడిదారులకే దేశసంపదను దోచిపెట్టే మోదీ ప్రభుత్వ ఆర్థిక విధానాలనపైన మాట్లాడుతూ ప్రత్యామ్నాయాలను ప్రతిపాదిస్తూ యాత్రలో రాహుల్‌గాంధీ సందేశాలు సాగాయి. ఈ యాత్ర కేవలం కాంగ్రెస్ పార్టీకి, ఎన్నికలకు మాత్రమే పరిమితమైంది కాదని, విశాల దేశ సమైక్యత కోసం అన్ని వర్గాల, మతాల ప్రజల్ని సంఘటితం చేసే చారిత్రక ప్రాధాన్యం కలిగినదిగా చూడాలని రాహుల్‌గాంధీ పదేపదే చెప్పారు. యాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ ప్రజల్లో కలిగించే చైతన్యం, మార్పు సంగతేమోకానీ ప్రజల్ని కలుసుకోవడం, వారి సమస్యలపై చర్చించడం ద్వారా కాంగ్రెస్‌పార్టీ, ముఖ్యంగా రాహుల్‌గాంధీ ఎంతగానో మార్పుకు లోనవుతారని కాంగ్రెస్ అభిమాన మేధావులు కొందరు యాత్ర ప్రారంభంలోనే వాఖ్యానించారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశ చరిత్రలో చిరస్మరణీయమైన ఈ లాంగ్‌మార్చ్ మన దేశంలోనే కాదు ప్రపంచంలోనూ ప్రాముఖ్యతను సంతరించుకున్నది. కోట్లాది మంది కాంగ్రెస్ కార్యకర్తల సమరోత్సాహం, శ్రమ, త్యాగాలు అటు దేశానికీ, ఇటు కాంగ్రెస్ పార్టీకి భరోసాను కల్పించడంలో సఫలీకృతం అయ్యాయనే చెప్పాలి. మేము అధిగమిస్తామని పలికిన సోనియా గాంధీ మాటలు ఆచరణలో నిగ్గుతేలాయి. అయితే భారత్ జోడో యాత్ర లక్ష్యం సుదీర్ఘమైనది. ఇది కేవలం కాంగ్రెస్ పార్టీకి, ఎన్నికల్లో ఆ పార్టీ గెలుపు ఓటములకు సంబంధించినది మాత్రమే కాదు. అంతకుమించి లోతైనది. విశాలమైనది. భారతదేశ స్వాతంత్ర్యోద్యమ జాతీయ స్ఫూర్తి, యూనియన్ ఆఫ్ ఇండియా రాజ్యాంగ లక్ష్యాలు, దేశంలోని బహుళత్వం, లౌకికత్వం, సంక్షేమ రాజ్యం, బలహీన వర్గాల, మహిళల హక్కులు, సాధికారత లాంటి అనేక అంశాలకు సంబంధించి మౌలిక సిద్ధాంతాలను, కార్యాచరణలను తిరిగి కాపాడుకునే గొప్ప మహోద్యమం ఈ జోడో యాత్ర. రానున్న ఎన్నికల్లో పలు రాష్ట్రాల్లోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాలేకపోతే ఈ యాత్ర ప్రయోజనం ఏమిటని ప్రశ్నించే వారికి భారత్ జోడో యాత్ర మౌలికంగానే అర్థం కాలేదని అనుకోవాలి. లేదా అర్థమైనా ఎన్నికల బరిలో కాంగ్రెస్ పరాజయం పొందితే జోడో యాత్ర లక్ష్యాలు కూడా ఓడిపోయాయనే నిర్ధారణ చేసి అటు కాంగ్రెస్‌ను, ఇటు దేశ ప్రజాస్వామిక శక్తులను మరింత నిర్వీర్యం చేసేందుకు కాపు కాసుక్కూర్చున్న మనువాద, కార్పొరేట్ శక్తుల ఎత్తుగడగా అని అనుకోవాలి. యాత్ర ప్రారంభమైనప్పుడు కాస్తంత సౌమ్యంగా సాగిన రాహుల్‌గాంధీ సందేశాలు రానురాను రాటుదేలాయి. గతంకన్నా మరింత స్పష్టంగా సూటిగా పరిణతితో సాగాయి. అవసరమైనచోట నిష్కర్షగా రాజీలేకుండా మాట్లాడే తెగువ కనిపించింది. భారత్ జోడో యాత్ర భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం సాగుతున్న యాత్ర అని స్పష్టం చేసాడు. దేశం కొద్దిమంది పెట్టుబడిదారుల ఆధీనంలోకి వెళ్లిపోతున్నదని హెచ్చరించాడు. ఢిల్లీ ఎర్రకోట దగ్గర మాట్లాడుతూ ప్రధానస్రవంతి మీడియా 24 గంటలూ దేశంలో ముస్లింలు, హిందువుల మధ్య అగ్గిరాజేసేందుకే వార్తలు, చర్చలూ చేస్తున్నది కానీ రైతుల, కార్మికుల, పేదల సమస్యలను పట్టించుకోవడం లేదని బాహాటంగానే విమర్శించాడు. బీజేపీ, ఆరెస్సెస్‌లు ఫాసిస్టు బావజాలం కలిగిన సంస్థలని కుండబద్దలు కొట్టినట్టు వెల్లడించాడు. 'తన తల తెగిపడినా ఆరెస్సెస్ కార్యాలయం మెట్లు ఎక్కను' అంటూ ఒక మీడియా సమావేశంలో తన సిద్ధాంత బలాన్ని దృఢంగా ఎలుగెత్తి చాటాడు. బహుశా కాంగ్రెస్ పార్టీ నుంచి ఇటీవలి చరిత్రలో ఆరెస్సెస్ సిద్ధాంతాలపైన ఇంత తీవ్రంగా గిరిగీసి మాట్లాడిన నాయకుడు మరొకరు లేరు. క్రోనీ కేపిటలిస్టులు, బడా పెట్టుబడిదారులు దేశంలో ఎవరినైనా కొనగలరేమో కానీ తన అన్నను (రాహుల్ గాంధీని) మాత్రం కొనలేరని ప్రియాంకగాంధీ ఢిల్లీ సభలో ప్రకటన చేయడం రాహుల్ గాంధీ దృఢ వ్యక్తిత్వాన్ని, మౌలిక అంశాలపై రాజీలేని తత్వాన్ని చాటుతుంది. కాంగ్రెస్ పార్టీకే కాదు, యావత్తు దేశానికి నేడు అగ్రగామి మార్గదర్శకుడిగా, దళనాయకుడిగా నిలిచే యోగ్యతను, బాధ్యతను రాహుల్‌గాంధీ భుజాలపై ఈ యాత్ర నిలిపింది. రాహుల్‌గాంధీ శ్రమించిన తీరు యావత్తు ప్రపంచాన్ని ఆశ్చర్యానికి లోను చేస్తూ అబ్బురపరిచింది. యాత్ర ప్రారంభంలో ప్రభుత్వం వైపున పనిచేసే ప్రధానస్రవంతి మీడియా పట్టించుకోకపోగా, వ్యతిరేక వార్తల కోసం గుంటనక్కలా ఎదురుచూసింది. ప్రజామద్దతుతో మహోన్నతంగా యాత్ర ముందుకు సాగడంతో మరో ఎత్తుగడ వేసి ఎన్నికలతో (ముఖ్యంగా గుజరాత్ ఎన్నికలతో) ముడిపెట్టి చర్చలు చేయడం ద్వారా యాత్ర ప్రభావాన్ని కుదించే ఎత్తుగడలకు పూనుకున్నది. చివరకు ఇప్పుడు రాహుల్‌గాంధీ ఇమేజ్ అన్ని రాష్ట్రాల్లో పెరిగినట్టు తమ సర్వేలు నిర్ధారిస్తున్నట్లు చర్చలు చేస్తున్నది. ఎన్నికల సర్వే సంస్థ 'సీ వోటర్' నిర్వహించిన సర్వేల్లో యాత్ర తర్వాత దక్షిణాదిన 50 నుంచి 60శాతం, ఉత్తరాదిన 40 నుంచి 50 శాతం రాహుల్ ఇమేజ్ ప్రజల్లో పెరిగిందని ప్రకటించింది. సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలే తమకు తాముగా జోడో యాత్ర విజయపథాన్ని, ప్రభావాన్ని యథాతథంగా రికార్డు చేసి కోట్లాది ప్రజలకు చేరవేసారు. ఆ రకంగా ఇది ప్రధానస్రవంతి మీడియాను బోనులో నిలపిన ప్రజల విజయం. భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా జనవరి 26 నుంచి మార్చి 26 వరకూ 'హాత్ సే హాత్ జోడో అభియాన్' పేరుతో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ప్రజల వద్దకు వెళ్ళే కార్యక్రమాన్ని ప్రకటించింది. రాహుల్‌గాంధీ ప్రజలను ఉద్దేశించి రాసిన లేఖతోపాటు, ఎనిమిదేళ్ళ బీజేపీ పాలనపై చార్జిషీటును విడుదల చేసి ప్రతి ఇంటికీ చేరే కార్యాచరణ ఇచ్చింది.

# పేదల కన్నీటితో తడుస్తున్న భారతదేశం



భారతదేశంలో ఒక శాతం మంది దగ్గర నలభై శాతం సంపద వుందని ఒక సర్వే చెబుతుంది. ఐదు శాతం కుబేరుల చేతిలో అరవై రెండు శాతం సంపద వుందని ఆక్స్‌ఫామ్ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అమితాబ్ బెహర్ చెప్పారు. దేశంలో ఆకలితో వున్న వారి సంఖ్య 2018లో 190 మిలియన్ల నుంచి 2022 నాటికి 350 మిలియన్లకు పెరిగిందని చెప్పారు. నిజానికి ఆకలిగొనడం, అనారోగ్యం, పనిలేనితనం, వలసతో నివాసంలేని జీవితంలో 60 కోట్ల మంది కునారిల్లుతున్నారు. మరోప్రక్క అరవై శాతం మంది పేదరికంలో, అస్పృశ్యతలో, వృత్తి శైథిల్యంలో బతుకుతున్నారు. క్వారీల్లో రాళ్ళు గొడుతున్న పిల్లలు, హోటళ్ళలో పాచి పట్టిన చేతులతో కప్పులు కడుగుతున్న పిల్లలు, భర్త చనిపోయాక అభాగ్యవతులై పిల్లల్ని పోషించలేక దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తున్న వితంతువులు, మరొప్రక్క జీవన సంక్షోభాన్ని అనుభవిస్తున్నారు. గర్భవతయిన స్త్రీలు ఎంతోమంది ఒక గ్లాసెడు పాలు తాగలేని పరిస్థితిలో ఉన్నారు. ఇది రక్తలేమి భారతం. ఎంతోమంది స్త్రీలకు కాల్షియం లేక నడి వయస్సుకు ముందే ఎముకలు, కీళ్ళనొప్పులతో కుంటుతున్నారు. నిజానికి పేవ్‌మెంట్‌ల మీద నిద్రిస్తున్న పిల్లలు, రైల్వేస్టేషన్‌లలో పోలీసుల దెబ్బలు తింటూ పడుకోవడానికి చోటులేని పిల్లలు, చలికి దుప్పటి లేక ఒకరికొకరు పెనవేసుకొని హాస్టల్‌లో పడుకొంటున్న పిల్లలు పౌష్టిక ఆహారం లేక కాళ్లు సన్నబడి, పొట్టలు ఉబ్బి, కళ్లు పీక్కపోయి నరాల శక్తిలేక బందాడుతున్న పిల్లలు, మోకాళ్లలో మూలిగ లేక వంగి రోడ్ల మీద తచ్చాడుతున్న ముసలివాళ్ళ పరిస్థితి దయనీయంగా ఉంది. నిజానికి 2011లో భారతదేశ జనాభాలో తొమ్మిది శాతంగా వున్న వృద్ధులు అంటే 60 సంవత్సరాలు దాటినవారు ఇప్పుడు పన్నెండు శాతంకు పెరిగింది. 2036కి వీరి సంఖ్య 18% అవుతుంది. వృద్ధాప్యంలో అనారోగ్యంతో ఎక్కువమంది చూసేవాళ్ళు లేక బాధపడుతున్నారు. చాలామంది వృద్ధులు డిప్రెషన్‌లో వున్నారు. వృద్ధాప్యపు కష్టాలు పేదరికానికి సంబంధించినవి మాత్రమే కాదు. అనేక ఆరోగ్య సమస్యల పరిష్కారానికి, కొన్ని సందర్భాల్లో ఒంటరితనం నుంచి బైట పడటానికి కూడా డబ్బు సహాయపడుతుంది. వృద్ధులకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించాలంటే..... ముందుగా వారిని పేదరికం నుంచి, దానితో వచ్చే కష్టనష్టాల నుండి రక్షించడమే మొదటి కర్తవ్యం అయి వుండాలి. వృద్ధాప్యంలో కూడా అస్పృశ్యత వుంది. చాలామంది వృద్ధులకు ఇళ్ళులేవు. వారికి వున్న ఒక సెంటు ముగ్గురు, నలుగురు పిల్లలకు పంచి ఇస్తారు. వారికి పండుకోవడానికి చోటు వుండదు. చాలామంది చెట్లక్రింద కీలు మంచంలో దళిత వృద్ధులు పండుకొంటున్నారు. అస్పృశ్య కులాల్లో పండుకోవడానికి చోటులేని వాళ్ళు ఎక్కువ. పైగా వీరిని పిల్లలు చూడలేని పరిస్థితుల్లో వుంటారు. ఎక్కువ మంది దళితులు పిల్లల్ని, వృద్ధుల్ని వదిలేసి దూర ప్రాంతాలకు పనికి వలస వెళతారు. బలమైన కుక్కలు ఇంటిలోకి చొరబడినప్పుడు వాటిని తరమలేని పరిస్థితులలో వున్నారు. కుక్కలు కరచి చనిపోయినవాళ్ళు, పాములు కరచి చనిపోయినవాళ్ళు, ఎలుకలు కరచి చనిపోయిన వాళ్ళు దళిత వృద్ధుల్లో ఎక్కువ మంది వున్నారు. చాలామంది దళిత సంతానంలో మొదటి వారు త్యాగాలు చేసి తరువాత వారిని తమ్ముళ్లని, చెల్లెళ్లని చదివిస్తారు. చదివిస్తే వీళ్ళు ఉద్యోగులయ్యాక ఎవరు చదివించారో వారిని పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా దళిత ఉద్యోగులు తమ తల్లిదండ్రుల్ని చూడకుండా, పల్లెటూరులో వున్న ఇల్లు కూడా అమ్మేసుకుని వారిని రోడ్లపాలు చేస్తున్న సంఘటనలు కూడా ఎక్కువగానే వున్నాయి. ముఖ్యంగా యానాదుల, ఎరుకల కులాల్లో ఇప్పటికీ తీవ్రమైన పేదరికంతో అభాగ్యులుగా జీవిస్తున్నారు. అస్పృశ్య వాడల్లోకి అగ్ర కులాల గ్రామాల నుండి మురుగు నీరు వచ్చి దోమలు, ఈగలు విపరీతంగా కమ్ముకొని నిరంతరం జ్వరాలతో కొట్టుమిట్టాడుతున్నారు. దళిత గిరిజన వాడల్లో టైఫాయిడ్ జ్వరం బాగా విజృంభించింది. ప్రతి ఇంటలో జ్వరంతో పడకలో వుండే వారి సంఖ్య పెరుగుతోంది. మరో ప్రక్క ధనవంతులు స్టార్ హోటళ్ళలో తిన్న ఆహారంలో వదిలి పెట్టినవి లారీల్లో తెచ్చి రొయ్యల చెరువులకు వేస్తున్నారు. ధనవంతులకు ధనం పెరిగిపోయి కొవ్వుతో కూడిన ఆహారం అమితంగా తినడం వల్ల, కొవ్వుతీసే యంత్రాలకు పనిపెరిగింది. పేదవాళ్ళ పిల్లలు, తల్లిదండ్రులు ఒకేసారి అటు పనికి, ఇటు బడికి వెళ్ళవలసి రావడంతో దళిత విద్యార్థులు అన్నం తినకుండానే బడికి వెళుతున్నారు. మధ్యాహ్న భోజనం వరకు ఆకలితో వుంటున్నారు. ఎక్కువ మంది అమ్మాయిలు కళ్ళు తిరిగి పడిపోతున్నారు. అటు కార్పోరేటు స్కూళ్ళలో చదివే పిల్లలకు జీడిపప్పు, బాదం పప్పు, పిస్తా, ఎండుద్రాక్ష, యాపిల్, కమలాలు, బిస్కెట్స్ పెడుతున్నారు. దళిత ఆడపిల్లలు రజస్వలలు అయ్యాక కూడా కొబ్బరి బెల్లం పెట్టలేని పరిస్థితిలో దళిత కుటుంబాలు వున్నాయి. రోకళ్ళ పచ్చళ్ళు తినడం వల్ల కడుపులో మంటతో బాధపడుతున్నారు. దళిత పల్లెల్లో ఎక్కువ మంది అంధులుగా వున్నారు. శుక్లాలు తీయించుకున్నాక ఆపరేషన్ సరిగా జరగక అసలు కళ్లు కనబడని వారి సంఖ్య పెరుగుతుంది. వారు డయాబెటిస్‌తో బాధపడటం వల్ల దెబ్బలు తగిలి వ్రేళ్ళు, కాళ్ళు తీసేస్తున్నారు. నిజానికి ధనవంతుల ఇళ్ళల్లో స్విమ్మింగ్ ఫూల్స్, ఫ్రూట్ జ్యూస్ తీసే మిషన్లు, గ్రైండర్లు, వ్యాయామం చేసే మిషన్లు, పెద్ద పెద్ద టి.వి.లు, వాషింగ్ మిషన్లు, అన్నిటితో సుఖాలు అనుభవిస్తున్నారు. దళిత పల్లెల్లో ఆడవాళ్ళు పత్తితీయడానికి, మిరపకాయ కోయటానికి వెళ్ళి ఎంతో శ్రమ చేస్తున్నారు. అర్థాకలితో బతుకుతున్నారు. ఇకపోతే భారతదేశం ఆర్థిక వ్యవస్థలో కులం దాగుంది. ఎందుకంటే కులం వల్లే పేదరికంలో ఉన్న వారి సంఖ్య ఎక్కువగా ఉంది. అస్పృశ్య వాడల్లో మనం ఒకసారి సంచరిస్తే, ధనిక వాడల్లో మనం ఒకసారి సంచరిస్తే మనకు ఈ విషయం అర్థమవుతుంది. డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ "కమ్యూనిస్టులు కులాన్ని, అస్పృశ్యతను గూర్చి లోతైన అవగాహనతోను, కార్యక్రమాలతోనూ లేకపోవడం వల్ల భారతదేశానికి చాలా నష్టం జరిగింది. అని చెప్పాడు. ఎందుకంటే కమ్యూనిస్టులు రైతులు దగ్గర, ఉపాధ్యాయుల దగ్గర చందాలు తీసుకొని వారు మిడిల్ క్లాస్ కోసం పోరాడుతున్నారు. వారి పోరాటాలతో ఇప్పటికీ ఉన్నత మధ్య తరగతి వారి అవసరాల కోసం, రైతుల పేరుతో ఉన్న భూస్వాముల కోసం, వాళ్ల రాయితీల కోసం పోరాడుతున్నారు. అందుకే అంటరానితనం, అంటరానితనం వల్ల వచ్చిన పేదరికం అలానే ఉన్నాయి. నిజానికి భారతదేశంలో 40 కోట్ల మందికి త్రాగే నీరు లేదు. మురికి నీరు తాగుతున్నారు. భూమిలేని వారికి భూమిపంచాలనే మాట నాలుక మీద నుంచే వస్తుంది కానీ దానికోసం నిర్దిష్టమైన పోరాటాలు ఈ రెండు దశాబ్దాలలో కమ్యూనిస్టులు చేయలేదు. కమ్యూనిస్టు లీడర్లు యు.జి.ల్లో దళితవాడలో నిద్రించారు గానీ ఇప్పుడు దళితవాడలో నిద్రించి వాళ్ళ పేదరికం పోగొట్టడం కోసం పోరాటాలు చేసేవారు లేరు. అందుకే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ "హిందువులు వారిలో వారికెన్ని భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ గ్రామాల్లోని నిమ్న జాతులను అణిచివేసే విషయంలో ఒక్కటిగానే ఉన్నారని"చెప్పాడు. దానిలో చాలా నిజం ఉంది. ఎందుకంటే కమ్యూనిస్టులు కులాంతర వివాహాలను ఒక ఉద్యమంగా అస్పృశ్యతా నివారణ కోసం ఆమరణ నిరాహార దీక్షలు చేసిన సందర్భాలు లేవు. కాబట్టి అంబేద్కర్ "ఇక మీరు ఇతరుల మీద ఆధారపడవద్దు ఆత్మగౌరవంతో మీ పోరాటం మీరే చేసుకోండి అని చెప్పాడు. అంతేకాదు "ఒక ఆర్థిక సంస్థగా కులం చాలా ప్రమాదకరమైనది. మానవుని సహజమైన శక్తులను అణచివేసి, సాంఘిక జీవన నియమాల పతనానికి కులం కారణమవుతుంది."అన్నాడు. ఇది చాలా బలమైన మాట. ఇది ఒక ఆర్థిక సామాజిక శాస్త్రవేత్తగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చెప్పాడు. ఎందుకంటే ఎంతో ప్రతిభ ఉండి, విద్యాభ్యాసం కొనసాగించలేక, డ్రాప్ అవుట్ అవుతూ పెయింటర్స్‌గా, బేలుదారులుగా, రాడ్ బెండింగ్ చేసేవారుగా, డిగ్రీలు చదివిన దళితులు కూడా గ్రామాల్లో జీవిస్తున్నారు. దళితుల మీద విపరీతమైన ద్వేషము అనాది నుంచి కుమ్మరించబడుతూ వచ్చింది. ఈ రోజున ఒక్క శాతం మంది ధనవంతుల్లో నలభై శాతం సంపద ఉందంటే మిగిలిన అరవై శాతంలో దళిత బహుజన మైనార్టీలు ఎక్కువని మనం అర్థం చేసుకోవచ్చు. అందుకే అంబేద్కర్ చెప్పాడు. "దళితులు సంపద చేజిక్కించుకోకుండా హిందూ ధర్మ శాస్త్రాలు ఆంక్షలు విధించాయి. బలవంతంగా రుద్దబడిన ఈ పేదరికం ప్రపంచంలో ఇంకెక్కడా కనబడదు. ఇది బ్రాహ్మణవాదం దళితులపై ద్వేషంతో చేసిన చర్య. అందుకే నేను భారత రాజ్యాంగంలో శూద్రులకు, అతిశూద్రులకు, ఆదివాసీలకు పోరాడే హక్కు సాధించాను."అని అన్నాడు. ఇది కీలకమైన విషయం. సంపద కొన్ని కులాల్లోనే ఎందుకు పెరుగుతుంది? ప్రాజెక్టులు, పరిశ్రమలు, భూమి, సంస్థలు, రాజకీయ పార్టీలు ఐదు కులాల్లోనే ఎందుకు ఉన్నాయి? ఈ కుల ఆధిపత్య వ్యవస్థను దళితులారా మీరు ఎదిరించాలంటే మీరు మీ స్వీయ ఎజెండాను అమలు పరచాలని అంబేద్కర్ చెప్పాడు. 1. మీ వెలిని మీరే పోగొట్టుకోగలగాలి, 2. మీలోని ఆత్మ న్యూనతా భావం నుండి మీరు బయటపడాలి. 3. మీరు తప్పక హిందూ మతం నుండి బయటకు రావాలి. అని చెప్తూ "మీకు రాజ్యాధికారం రాకుండా మీ కులం పోదు, మీ పేదరికం పోదు" అని కూడా చెప్పాడు అంబేద్కర్. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఈ శూద్ర కులాల్లో భూస్వాములు ఆయా రాష్ట్రాల మీద పెత్తనాలు చేస్తారని, వాళ్లు దళితుల్ని ఎదగకుండా ప్రయత్నం చేస్తారని, వాళ్లు బ్రాహ్మణ వాదానికి కొమ్ముకాస్తారని ఆనాడే చెప్పాడు. దళిత బహుజనుల మైనార్టీలకు రాజ్యాధికార భావం ఈనాడు పెరగవలసివుంది. అంబేద్కర్ రాజ్యాధికారం అన్ని ద్వారాలు తెరవడానికి ప్రధానమైన కీ అని చెప్పారు. నిజానికి భారతదేశంలో సాంఘిక విప్లవాన్ని, కుల నిర్మూలనను 'ఆర్థిక సమతా వాదులు' విస్మరించినట్లయితే వారికి విప్లవం సుదూరంలో వుండక తప్పదు. ఒకవేళ సాంఘిక వ్యవస్థలో వున్న అంతరాల పట్ల నిర్లక్ష్య వైఖరి వహిస్తే చివరకు వారి విప్లవ సాధనలో కూడా కుల వ్యవస్థ యొక్క దుష్ఫలితాలు ప్రతిఫలించక తప్పదు. ఈ విషయాన్ని ధృవీకరిస్తూ అంబేద్కర్ ఇలా పేర్కొన్నారు..."ఇండియాలో సాంఘిక వ్యవస్థను సోషలిస్టులు ఎదుర్కొనక తప్పదు. అలా ఎదుర్కొనకుండా విప్లవం సాధ్యం కాదు. ఒకవేళ అది సాధ్యమైనా, వారి ఆశయాలు నెరవేరాలంటే సదరు సాంఘిక వ్యవస్థతో సోషలిస్టులను ఉద్దేశించి చెప్పిన మాటలు కమ్యూనిస్టులకు కూడా వర్తిస్తాయి. ఏ సమాజానికైనా ఆర్థిక విప్లవము, ఆర్థిక సమత ముఖ్యమైన విషయము అయితే ఆర్థిక సాంఘిక వ్యవస్థలు రెండూ పరస్పర సంబంధితాలు, పరస్పర ప్రేరకాలు, పరస్పర స్ఫోరకాలు. వాటి రెండింటిని పెనవేసి నడపని ఏ ఉద్యమమైనా సాంఘిక పోరాటాల పునాది వుండాదని డా॥బి.ఆర్.అంబేద్కర్ నొక్కి వక్కాణించారు. కుల నిర్మూలనా ఉద్యమం భారతజాతిని ఐక్యం చేస్తుందని ఆయన సిద్ధాంతీకరించాడు. కమ్యూనిస్టులు, సోషలిస్టులు, ఆర్థిక సమతావాదులు, సామాజిక ఆర్థిక వాదులు వీరందరూ దేశ సంపదను అందరికీ పంచే విషయంలో ఏకమవ్వాలి. సంపదను పంచడమే కాదు, అట్టడుగున వున్న దళితులకు, ఆదివాసులకు, సంపద ఎక్కువ భాగం ఇవ్వాల్సిన చారిత్రక అవసరం ఉంది. తరతరాలుగా భారతదేశం వారికి ఎంతో రుణపడి వుంది. అంబేద్కర్ భూమిని, పరిశ్రమలను జాతీయం చేయమన్నారు. ఏదైనా ఈ దేశానికి మూల శక్తులైన వారు దారిద్ర్యంలో వుంటే దేశం అభివృద్ధి చెందడం అసాధ్యం. ఈ విజ్ఞత పాలకులకు వుండవలసిన అవసరం వుంది. డా॥ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలను కుల దృష్టితో చూడకూడదు. జాతీయ భావనతోను ప్రాపంచిక ధృక్పథంతోను లౌకిక ప్రజాస్వామ్య ధృక్పథంతోను చూడవలసి వుంది. అప్పుడే భారతదేశంలో సామాజిక ఆర్థిక విప్లవం ప్రతిఫలిస్తుంది. డా॥బి.ఆర్.అంబేద్కర్ తన రాజ్యాంగంలో ఆర్థిక సమతను, సామాజిక సమానతను, సాంస్కృతిక ప్రగతిని విద్యా విప్లవాన్ని సమతుల్యంగా సమన్వయించారు. వాటన్నింటిని సాధించుకోవాల్సిన బాధ్యత ఈ తరానిదే. అందుకే కాశ్మీరు నుండ కన్యాకుమారి వరకు ఆయన చూపుడు వేలు మానవ హక్కుల పోరాటాన్ని మనకు జ్ఞాపకం చేస్తుంది. పోరాడే వాడే విజేత. చరిత్రతో నడవడమే కాదు, చరిత్రను మార్చే శక్తులుగా మనం ముందుకు నాడువాలి.

**డాక్టర్. కత్తి పద్మారావు**
**దళిత ఉద్యమ నేత**
**9849741695**

## జగన్ రెడ్డి రాక్షస పాలన అంతమొందించడానికే "యువగళం" పాదయాత్ర..



గోకవరం ప్రజాపాలన జనవరి 27: ఒక్క చాన్స్ ప్లీజ్ అంటూ, ముద్దులు పెడుతూ, మహిళలకు 45 సంవత్సరాలకే పింఛను, నిరుద్యోగ యువతకు ప్రతి సంవత్సరం జనవరి 1 వ తేదిన జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ ఇస్తానంటూ, రైతులకు 3 వేల కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధి లాంటి అనేక వాగ్ధానాలు చేసి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని తుంగలో తొక్కిరాక్షస పరిపాలన చేస్తున్నారని, గోకవరం మండల తెలుగు యువత అధ్యక్షులు గుండా శివప్రసాద్ ఆరోపించారు. జగన్ మోహన్ రెడ్డి పాలనలో దగాపడ్డ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు భరోసాగా, వారి తరుపున గళం వినిపించడానికి నేనున్నానంటూ, జగన్ మోహన్ రెడ్డి రాక్షసపాలనకు చరమగీతం పాడటానికి, "యువగళం" పేరుతో 400 రోజులు 4 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేయడానికి, కుప్పంలో తొలి అడుగు వేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనాయకులు నారా లోకేష్ కి హార్ధిక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో రకాలఅడ్డంకులు సృష్టించడానికి ప్రయత్నాలు చేసినా, "యువగళం"పాదయాత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని, శివప్రసాద్ తెలిపారు.

## నారా లోకేష్‌ను కలిసిన కుడుపూడి సత్తిబాబు.. యువగళం ఏర్పాట్ల పర్యవేక్షణ



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: యువగళం పేరిట తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర చేపట్టిన నేపధ్యంలో ఆయన్ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి వాసుతో పాటు టీడీపీ బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు మర్యాదపూర్వకంగా కలిసిశారు. కడప విమానాశ్రయంలో ఆయన్ను కలిసి స్వాగతం పలికారు. అలాగే ఆయనతో పాటు తిరుమల తిరుపతి దేవస్థానం చేరుకుని వెంకన్న స్వామి వారిని దర్శించుకున్నారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఎటువంటి ఆటంకాలు లేకుండా దిగ్విజయంగా పూర్తి కావాలని స్వామి వారిని వేడుకున్నారు. అక్కడి నుంచి కుప్పం చేరుకుని యువగళం పాదయాత్ర సందర్భంగా కుప్పంలో భారీ బహిరంగ సభ జరగనున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను కుడుపూడి సత్తిబాబు పర్యవేక్షించారు.

## గణతంత్ర దినోత్సవంలో అంబేద్కర్ చిత్రపటాన్నీ విస్మరించిడం తగదు



గోకవరం ప్రజా పాలన జనవరి 27: మండల కేంద్రమైన గోకవరం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని విస్మరించడం తగదని గోకవరం మండల దళిత సంఘాలు దళిత నాయకులు తమ ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పలువురు దళిత నాయకులు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగ దినోత్సవంగా పరిగణిస్తారని అయితే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని గణతంత్ర దినోత్సవం వేడుకల్లో విస్మరించిన గోకవరం పంచాయతీ కార్యదర్శి టి శ్రీనివాస్ పై తగిన చర్యలు తీసుకోవాలని తమ ఆవేదన వ్యక్తం చేశారు భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునర్వృతం కాకుండా ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు ఈ విషయంపై దళిత సంఘాలు నాయకులు దేవి చౌక్ సెంటర్ వద్ద ధర్నా నిర్వహించి అనంతరం స్థానిక తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కె వి ఎస్ ఎస్ ఎస్ మూర్తి కి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో గోకవరం మండల దళిత సంఘాలు దళిత నాయకులు పాల్గొన్నారు

## గోకవరంలో వరల్డ్ ఎలక్ట్రీషియన్ డే



గోకవరం ప్రజా పాలన జనవరి 27: మండల కేంద్రమైన రెవెన్యూ కార్యాలయం వద్ద గలగోకవరం యునైటెడ్ ఎలక్ట్రీషియన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం వరల్డ్ ఎలక్ట్రీషియన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కరెంట బల్బుని కనుగొన్న దామస్ ఆల్వా ఎడిషన్ జ్ఞాపకార్థం యూనియన్ కార్యాలయం వద్ద ఆల్వా ఎడిషన్ విగ్రహం నిర్మాణం నిమిత్తం శంకుస్థాపన చేయడం జరిగింది అనంతరం యునైటెడ్ ఎలక్ట్రీషియన్ యూనియన్ కార్మికులు ఊరేగింపుగా మెయిన్ రోడ్డు మీదగా గ్రామపంచాయతీ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం ఎం వి ఎస్ ఆర్ రాజు. సి యాదుల సూరి ప్రకాష్. కంబాల బాబ్జి. పాలిపీ నాగేశ్వరరావు. గునిపెల్లి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ యువ గళం పాదయాత్రలో పాల్గొన్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నేతలు





జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.కాకినాడ జిల్లా చిత్తూరు జిల్లా జనవరి 2: చిత్తూరు జిల్లా కుప్పం నుండి జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్ర ఉదయం 11 గంటలకు ప్రారంభమై ప్రజల కష్టాలు తెలుసుకుంటూ సాగుతుంది. ఈ పాదయాత్రకు సంఘీభావంగా కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, యువ నేతలు పరిటాల శ్రీరామ్ జిఎంసి మాధుర్ బాలయోగి, బొడ్డు వెంకటరమణ చౌదరి, మాజీ ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, ఎస్ వి ఎస్ ఎన్ వర్మ, వరుపుల రాజా, అయితా బత్తుల ఆనందరావు, పేరా బత్తుల రాజశేఖర్ తదితరులు పాదయాత్ర చేస్తున్నారు. సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ గాడి తప్పిన పాలనపై పోరాటం కొరకై ఉపాధి కోల్పోయిన యువతకై. రక్షణ కరువైన చెల్లెమ్మల కోసమై బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా. భవిష్యత్తు తరానికి బాసటగా. పోరాటం కార్యకర్తల రక్షణ ప్రజల సంక్షేమమే యువత కోసం. పేదల కోసం,నాటి తరానికి నేటి తరానికి వారధిగా రాబోయే భవిష్యత్తుకు దిక్సూచిగా నవ్యాంధ్ర భవిష్యత్తు కోసం 'బంధాలన్నీ వదిలి"400 రోజులు. 4000 కిలోమీటర్లు నాలుగు వందల రోజులు కుటుంబాన్ని వదిలి అఖిలాంధ్ర ప్రజల కోసం ప్రజాక్షేత్రం లోకి ఇక మీతోనే అంటూ యువగళం తో మీకోసం ప్రశ్నించడానికి ముందు అడుగు వేస్తు పాదయాత్రతో కలిసి ప్రజల్లోకి వస్తున్న యంగ్ అండ్ డైనమిక్ లీడర్ కార్యకర్తల సంక్షేమ సారధి భావితరాలకు దిక్సూచి లియువత భవితకు బంగారు బాట వేయడం కోసం యువగళం తో ప్రజల మధ్యకు వస్తున్న యువనేత నారా లోకేష్ జగన్ మోహన్ రెడ్డి మాటలు నమ్మి దగాపడ్డ నవ్యాంధ్ర ప్రజల కోసం ప్రతి ఒక్కరు లోకేష్ కి మద్దతుఇవ్వాలనికోరుకుంటున్నాను అన్నారు.

## దళితులకు రావలసిన స్వయం ఉపాధి నిధులను వైసిపి ప్రభుత్వం రద్దు పరచడం దుర్మార్గం



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జనవరి 27. (ప్రజాపాలన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ లో వైయస్సార్ ప్రభుత్వం గత మూడున్నర సంవత్సరాలుగా ఎస్సీలకు రావలసిన స్వయం ఉపాధి నిధులను రద్దుపరిచి ఎస్సీలను అన్యాయం చేశారని పల్నాడు జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ తీవ్రంగా విమర్శించారు .శుక్రవారం సత్తెనపల్లి రోడ్డు లోని ఎమ్మార్పీఎస్ ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు . ఎంఆర్పిఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ మాదిగ ఆదేశాలతో ఈ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మీరయ్య మాదిగ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి మూడున్నర సంవత్సరాలు కావస్తున్న దళితుల సమస్యలపై ప్రభుత్వం పట్టించుకోకుండా దళిత సంక్షేమ పథకాలను రద్దు చేయడం దారుణమని అన్నారు. ఆర్థిక మూలాల ద్వారా మళ్ళించి దళితులకు రాజ్యాంగ బద్దంగా రావలసిన స్వయం ఉపాధి నిధులను తుంగలో తొక్కేశారని అన్నారు. గత ప్రభుత్వం మాదిగలకు , ఎస్సీ ఎస్టీ లోలను ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అన్ని లోన్లు విడుదల చేశారని అన్నారు. జగనన్న ఆసరా, జగనన్న తోడు అనేక పథకాలు పేరుతో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ప్రభుత్వం ఆ పథకాలకు మళ్ళించారని అన్నారు. వైఎస్ఆర్సిపి జాతీయ సమావేశంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి మేరుగా నాగార్జున ఎస్సీ ఎస్టీ నిధులు ఖర్చు పెట్టామని చెప్పటం ఆశ్చర్యమని అన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టిందో శ్వేత పత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం వెంటనే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వైయస్సార్ ప్రభుత్వం దళితుల అభివృద్ధికి ఇచ్చే సబ్ ప్లాన్ నిధులు వెంటనే మంజూరు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా మాదిగలు, మాదిగల ఉప కులాలు కలిసి ప్రభుత్వం పై తిరుగుబాటు చేస్తామని, ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అడపా మోహన్ మాదిగ ,నరసరావుపేట నియోజకవర్గం ఎం బాబురావు, ఎం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ స్టాల్ ని సందర్శించిన పల్నాడు జిల్లా కలెక్టర్ యల్. శివశంకర్.ఐ. ఎ. యస్. , యస్. పి. రవిశంకర్, ఐ. పి. యస్.




పల్నాడు జిల్లా . నరసరావుపేట. జనవరి 27 ( ప్రజా పాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా ఏర్పడిన తరువాత పల్నాడు జిల్లా కేంద్రంలో మొట్టమొదటి రిపబ్లిక్ డే వేడుకల్ని స్థానిక స్టేడియంలో ఘనంగా నిర్వహించారు, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన స్టాల్స్ ఏర్పాటు చేసారు, ఐతే మొట్టమొదటి సారిగా పల్నాడు జిల్లా రహదారి భద్రతా కమిటీ సభ్యులు మారియూ రోడ్డు సేఫ్టీ యన్. జి ఓ రాష్ట్ర అధ్యక్షులు ఆర్. కె దుర్గ పద్మజ కి రహదారుల భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆర్. రాజా నాయక్ ఎంతో శ్రద్ధ తీసుకుని స్టాల్ ఏర్పాటు కి లిస్టులో పెరు జోడించడం తదుపరి రోడ్డు సేఫ్టీ యన్. జి.ఓ వారు స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్టాల్ నిర్వాహకులు ఆర్. కె. దుర్గ పద్మజ మాట్లాడుతూ రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ పై అవగాహన కోసమే విద్యార్థులకు, డ్రైవర్ల కుమా యన్. జి. ఓ తరుపున ఏ విధంగా అవగాహన కలిపిస్తామో అనే అంశాలను ఈ స్టాల్ లో ప్రదర్శి0చడం జరిగింది అని, రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ స్టాల్ ని సందర్శించిన పల్నాడు జిల్లా కలెక్టర్ యల్. శివశంకర్.ఐ. ఎ. యస్. ఒక మహిళ స్వచ్ఛంద ముగా రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నారని యస్. పి. రవిశంకర్, ఐ. పి. యస్ గారికి తెలిపారు అని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సూచన మేరకు మా యన్. జి. ఓ స్వచ్ఛంద ముగా కార్యక్రమాలు నిర్వహిస్తుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యన్. జి. ఓ సభ్యులు కోటేశ్వరరావు వెంకటేశ్వరరావు బంగారయ్య సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## హితకారిణి సమాజం ఉత్తమ అధ్యాపకురాలు అవార్డు పొందిన శశిబాల



రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి : 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హితకారిణి సమాజం ఆధ్వర్యంలో నడపబడుతున్న విద్యాసంస్థలలోని పలువురికి ఉత్తమ అధ్యాపకులు అవార్డులను ప్రదానం చేయగా శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ఎంబీఏ మహిళా కళాశాల తరపున పంతగడ శశిబాల ఈ అవార్డును హితకారిణి సమాజం చైర్మన్ కాశి ముని కుమారి, కళాశాల కరస్పాండెంట్ మరియు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె. విజయలక్ష్మి చేతుల మీదుగా అందుకున్నారని ఆ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ వి. విద్యా ప్రతిమ పత్రికా ప్రకటన విడుదల చేశారు. గత 14 సంవత్సరాలుగా కళాశాలలో హెచ్.ఆర్ అండ్ మార్కెటింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా సేవలందిస్తూ హెచ్.ఓ.డి స్థాయికి ఎదిగిన శశిబాల సేవలను కళాశాల యాజమాన్యం గుర్తించి ఉత్తమ అధ్యాపకురాలు అవార్డుతో సత్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కళాశాలలో మేనేజ్మెంట్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థినుల్లో నేటి పోటీ ప్రపంచపు సవాళ్ళను స్వీకరించి వాటిని అధిగమించేందుకు అవసరమైన మార్కెటింగ్ నైపుణ్యాలను నేర్పించడమే కాకుండా వారిలో టీమ్ స్పిరిట్ పెంపొందించేందుకు నిత్యం ఆమె కృషి చేస్తారని కొనియాడారు. ఈ సందర్భంగా కళాశాలలోని అధ్యాపకులు, ఆఫీసు సిబ్బంది మరియు విద్యార్థినులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఈ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

## నూతన గృహానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బి. శివకుమార్ జగ్గంపేట ఎంప్లాయిస్ కాలనీ లో నూతన గృహానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ ఎంపీటీసీలు ఆకుల శ్రీధర్ ,గొల్లపల్లి శ్రీను, పార్టీ నాయకులు ఇళ్ల అప్పారావు కాపు, నీలపల్లిఅప్పారావు,కిలపర్తివీరబాబు, పాల్గొన్నారు.

## తడి చెత్త - పొడి చెత్త వేరుగా చేసి పంచాయతీ సిబ్బందికి సహకరించండి: ఈవో కనగాల రవికుమార్



కంచికచర్ల జనవరి 27 ప్రజాపాలన ప్రతినిధి పట్ట ణం లోని ప్రజలు తడి చెత్త పొడి చెత్త వేరువేరుగావిభజిం చి పంచాయతీ సిబ్బందికి సహకరించాలని పంచాయతీ కార్యదర్శి కనగాల రవికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం రోజున ఆయన పలు ప్రాంతాలలో క్లీన్ ఆం ధ్ర ప్రదేశ్ వాహనంలో ప్రయాణించి పలువురు ప్రాం తా లలోని ప్రజల ఫిర్యాదులు మరియు పరిష్కారాలు చే స్తూ ప్రత్యేక ఆకర్షితులయ్యారు. ప్రతి ప్రాంతం వెళ్లి ప్ర జలను స్వయంగా పంచాయతీ సిబ్బంది ప్రతిరోజూ వచ్చి ఈ ప్రాంతంలో శుభ్రం చేసి చెత్త తీసుకు వెళు తు న్నారా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రజ లు స్వయంగా తనకు అందించిన ఫిర్యాదుల మేరకు పట్టణంలో పలు ప్రాంతాలలో తానే స్వయంగా పర్యటించడం జరిగిందని తెలిపారు. తమ సిబ్బంది ప్ర తి రోజు ప్రతి వీధి పరిశుభ్రం చేస్తున్నారని ప్రజలు ఇళ్ల మధ్యలో చెత్త ఎక్కడబడితే అక్కడ వెయ్యకుండా ని ల్వచేసి పంచాయతీ సిబ్బంది వచ్చినప్పుడు అందించాలని తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా అందించి పంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## చేదోడు సంక్షేమ పథకం లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జెసి ని కోరిన రూరల్ బీజేపీ



రాజమహేంద్రవరం రూరల్: ప్రజాపాలన ప్రతినిధి: చేదోడు సంక్షేమ పథకం లబ్ధిదారుల ఎంపిక కొరకు ఇటీవల కొత్తగా అనేక నిబంధనలు విధించారని వాటిమూలంగా ఎందరో లబ్ధిదారులకు ఇబ్బంది కరంగా తయారైందని వీటికి తోడు గా ఆధార్,కేస్ట్, ఇన్కమ్, సర్టిఫికెట్ లను సమర్పించుటకు ఆన్లైన్ లో లాగిన్ సమస్య పరిష్కారం చేయాలని, మరియు గడువు తేదీ ని మరికొద్ది రోజులు పొడిగించాలని, రాజమండ్రి రూరల్ మండలం బీజేపీ, మరియు ఓబీసీ మోర్చా, సభ్యులు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జెసి గారికి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో యానాపు ఏసు, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు కందుకూరి మనోజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల వెంకట్రావు, తనుబుద్ధి సూర్య భాస్కరరావు, కందికొండ రమేష్, మల్లాడి సత్య వరప్రసాద్, ఎన్వీబీఎన్ ఆచారి, నిమ్మకాయల సత్యనారాయణ, పట్నాల నాగార్జున, ఓబీసీ మోర్చా జిఎస్ సిద్ధాని వెంకట్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పివిఎల్ జన్మదిన వేడుకలు



ఉండి, జనవరి 27 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉండి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి, డిసిసిబి చైర్మన్ పి.వి.ఎల్ నరసింహరాజు పుట్టినరోజు వేడుకలు కాళ్ల మండలం పెదఅమిరం గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా %జూ% భీమవరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ పివిఎల్ నరసింహరాజును కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ అభిమానులు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ను, పివిఎల్ నరసింహరాజులను గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు ఉన్నారు.



# ప్రతీ కుటుంబ ఆర్ధికంగా ఎదిగితేనే రాష్ట్ర అభివృద్ధి

భీమవరం, జనవరి 27 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రతీ కుటుంబం ఆర్థికంగా ఎదిగితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని భావించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని యనమదుర్రు పంచాయతీ పరిధిలోని దేగాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల అమలును ఆరాతీసి గత మూడున్నర ఏళ్లుగా ఆయా కుటుంబాలకు అందిన సంక్షేమ లబ్ధి గురించి వివరించారు. పలువురు గ్రామస్తులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా అధికారులతో సమస్యలపై చర్చించి పరిష్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్ర ద్వారా 3 వేల 648 కిలోమీటర్ల పాదయాత్ర చేసి అన్ని వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకుని నవరత్నాలను రూపొందించి గడిచిన మూడున్నర సంవత్సరాల కాలంలో 98 శాతంకు పైగా హామీలను అమలు చేశారన్నారు. గ్రామంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా మూడున్నర ఏళ్లలో గ్రామస్తులకు సుమారు 15 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమస్యలు లేని గ్రామాలే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని ప్రజా సంక్షేమం కోసం లక్ష 70 వేల కోట్లు ఖర్చుచేసి ప్రతి కుటుంబానికి మేలు చేశారని అన్నారు. నియోజకవర్గంలో పేదల ఇళ్ల కోసం 3 వందల ఎకరాలు సమీకరించి15వేల మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేసామని తెలిపారు. గ్రామంలో కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను ఆయన లబ్ధిదారులకు అందించారు. భీమవరం పట్టణాన్ని జిల్లా కేంద్రంగా ముఖ్యమంత్రి ప్రకటించి జిల్లా వాసులపై ఆయనకున్న అభిమానాన్ని చాటుకున్నారని పట్టణాన్ని వసతులతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆయన వెల్లడించారు. ప్రతి సచివాలయానికి సమస్యలు పరిష్కరించేందుకు రూ 20 లక్షల నిధులను కేటాయించారని రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మనమంతా అండగా ఉందామన్నారు.



ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి సభ్యులు కాండ్రేగుల నరసింహారావు, గూడూరి ఉమాబాల, తాసిల్దార్ వై రవికుమార్, ఎంపీడీవో రామచంద్ర ప్రభు, ఏఈలు నరసయ్య, శశి కుమార్, శ్రీనివాస్, కనకారావు, బోరాబత్తుల రామ్మూర్తి, ఉపసర్పంచ్ తిరుమల విజయరామ్, కోఆప్షన్ సభ్యులు బద్దా శాంతారామ్, చిన్నమిల్లి వెంకటరాయుడు, కోడే యుగంధర్, చిన్నమిల్లి నాగన్న, నామన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ- చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ వెంట వందేభారత్ రైలును ప్రారంభించండి

### కేంద్ర రైల్వే మంత్రికి ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు విన్నపం



పల్నాడు జిల్లా . నరసరావుపేట .జనవరి 27 (ప్రజా పాలన ప్రతినిధి)తయారీ, సేవా రంగానికి ప్రధాన ప్రోత్సాహాన్ని అందించడానికి, మేక్ ఇన్ ఇండియా లక్ష్యాలను నెరవేర్చడానికి.. ఈస్ట్ కోస్ట్ ఎకనామిక్ కారిడార్‌లో కీలకభాగమై, జాతీయ ప్రాముఖ్యత కల్గి ఉన్న విశాఖపట్నం -చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ వెంట వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైల్‌ను ప్రవేశపెట్టాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు నరసరావుపేట లావు శ్రీకృష్ణదేవరాయలు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. 800కి.మీ పొడవైన ఈ కారిడార్ సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి.. వందేభారత్ రైలును ప్రవేశపెట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ రైలు ద్వారా అనుసంధానం ఏర్పడి.. వ్యాపారస్తులకు ప్రయాణాన్ని వేగవంతం చేస్తోందని, రెండు ప్రాంతాల మధ్య అపారమైన వ్యాపార అవకాశాలను సృష్టించడంతో పాటుగా సరఫరా గొలుసును ప్రోత్సహించి, అంతర్ రాష్ట్ర వ్యాపారాన్ని విస్తరించుటకు, ఉపాధి అవకాశాలు కల్పించుటకు సహాయ పడుతుందన్నారు. ఈ కారిడార్ అభివృద్ధి కోసం ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ తన మద్దతును ఇవ్వడం అనేది ఈ కారిడార్ ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కారిడార్..సుదీర్ఘ తీరప్రాంతం, వ్యూహాత్మకంగా ఉన్న ఓడరేవులను కల్గి ఉందని..భారతదేశాన్ని ఆగ్నేయ మరియు తూర్పు ఆసియాలోని గ్లోబల్ వాల్యూ చెయిన్‌లతో లింక్ చేయడానికి అనేక అంతర్జాతీయ గేట్‌వేలను తెరుస్తాయని,,ఇంత ప్రాధాన్యత ఉన్న ఈ విశాఖపట్నం- చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో వందేభారత్ రైలును ప్రవేశపెట్టాల్సిందిగా విన్నవించారు. ఈ కారిడార్‌లో ఉన్న విశాఖపట్నం అతిపెద్ద ఓడరేవుగా, పారిశ్రామిక కేంద్రంగా ఉందని, ఈ కొత్త రైలు వల్ల మరింత వృద్ధి పెరుగుందని పేర్కొన్నారు. అలాగే.. సికింద్రాబాద్- తిరుపతి మధ్య పిడుగురాళ్ల- గుంటూరు మీదుగా వందేభారత్ రైలును ప్రవేశపెట్టాలని అభ్యర్థించారు. తెలంగాణాలోని సికింద్రాబాద్ ప్రాంతం నుండి ఏటా లక్షలాది మంది తిరుపతిలోని ఆలయాలను సందర్శించుటకు వస్తుంటారని తెలిపారు. గుంటూరు రైల్వే డివిజిన్‌లో..ఆదర్శ స్టేషన్‌గా ఎంపిక కాబడిన పిడుగురాళ్ల రైల్వే స్టేషన్ మీదుగా గుంటూరు మీదుగా వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రవేశపెట్టడం అత్యవసరం అని, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల నుండి ఎక్కువగా వస్తున్న డిమాండ్ అని మంత్రికి ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు విన్నవించారు.

## లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న కందుకూరు తమ్ముళ్లు....



యువ గళం పేరుతో, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర శుక్రవారం కుప్పం నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు మొదటిరోజు పాదయాత్రలో పాల్గొన్నారు. కుప్పంలోని వరదరాజుల స్వామి ఆలయంలో పూజల అనంతరం, వారంతా లోకేష్ ను కలిసి పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం సాయంత్రం కుప్పంలో జరిగిన బహిరంగ సభలో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు దివి శివరాం దంపతులు, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షుడు నాదెండ్ల వెంకట సుబ్బారావు, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, పార్టీ నాయకులు ముచ్చు శ్రీను, షేక్ సలాం, పులి నాగరాజు, షేక్ ఫిరోజ్, బద్దిపూడి శిఖామణి, దార్ల సుబ్బారావు, లింగాబత్తిన మాల్యాద్రి, మణికే మాల్యాద్రి, షేక్ శతాక్షి, ముచ్చు ఓంకారం, చేకూరి కృష్ణ, ముప్పాళ్ళ శ్రీను, చెన్నారెడ్డి వెంకటరమణ, పాలమూరి అభిషేక్ పాల్, రాచగర్ల శివకుమార్, చింతల సింగయ్య, అమ్మనబ్రోలు మాధవ, అంచు పోగు వాసు, , చక్రవర్తుల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లెర్న్ అండ్ హెల్ప్ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఆదూరి వెంకటరత్నం



విజయవాడ జనవరి 27 ప్రజాపాలన ప్రతినిధి:గణ తంత్ర దినోత్సవంతో పాటుగా గ్రంథాలయోద్యమం అ నే ఒక వినూత్న, విశిష్ట కార్యక్రమానికి విజయవాడ రూరల్ మండలం, వెంకటాపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులుఎన్.మనోజ,సి.హెచ్.అరుణకుమారి శ్రీకారం చుట్టారు. డల్లాస్ నుండి దాత,కవిత మంగ ళ గిరి ఇచ్చిన విరాళంతో పదిహేను వేల ఖరీదు చేసే బాలసాహిత్యం పుస్తకాలను శివ జాస్తి (అమెరికా) 'లెర్న్ అండ్ హెల్ప్ కార్యక్రమం'లో భాగంగా ఈ పాఠ శాలకు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి ఆదూరి వెం కటరత్నం పాల్గొని మాట్లాడుతూపిల్లలలో సహజ నైపుణ్యాలను, నైతిక విలువలను, జ్ఞాన సముపార్జన ను పెంపొందించడంలో గ్రంధాలయాలు ఉపయోగ పడతాయని పేర్కొన్నారు.పుస్తకాలు చదవడం ఒక అలవాటుగా మారిన అంబేద్కర్ ప్రపంచంలోనే పెద్ద జ్ఞానవంతునిగా ఆవిర్భవించాడని, అతిపెద్ద దేశానికి రాజ్యాంగాన్ని రచించి ఇచ్చాడని అలా ప్రతి ఒక్క పిల్ల వాడు పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవా లని ఆయన కోరారు. పాఠశాలలో ఉపాధ్యాయు రా లైన బాలసాహిత్య రచయిత్రి మనోజ మాట్లాడు తూ ,స్వయంగా పిల్లల్లో పఠనాసక్తి పెంపుదలకు 24 సం వత్సరాలుగా కృషి చేయటం జరుగుతున్న నేపథ్యం లో ఈ అద్భుతమైన పుస్తకాలను మూడు కిలోమీటర్ల దూరంలో గల పాతపాడు,కె.వి.కండ్రిక పాఠశాలల వి ద్యార్థులకు కూడా అందజేయడం, తిరిగి తెచ్చు కో వటం, ఇంకా ఆదివారం ఒక్కో గ్రామంలో ఈ పుస్తకా లను పిల్లలకు అందుబాటులో ఉంచటం ఈ గ్రంథా లయోద్యమ ముఖ్య ఆశయాలనీ అన్నారు. ఈ కార్య క్రమంలో సత్యసాయి సమితినుండి రమాదేవి ప్రసాద్ ,సర్పంచ్ శ్రీమతి సుజాత, విద్యాకమిటీ ఛైర్మన్ అం క మహాలక్ష్మి,మహిళా పోలీస్ సజనీరాణి,కాటూరి రామే ష్, అంగన్వాడీ టీచర్లు,ఉపాధ్యాయులూపాల్గొన్నారు.

## యువగళానికి మద్దతుగా పోటెత్తిన జనం



జగ్గయ్యపేట జనవరి 27 ప్రజాపాలన ప్రతినిధి:తె లుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రివర్యులు యువ నాయకులు శ్రీ నారా లోకేష్ యువ గళం పేరుతో కుప్పం నుంచి చేపట్టిన పాదయాత్రకు సంఘీభావంగా జగ్గయ్యపేట పట్టణంలో మాజీ ము న్సిపల్ చైర్మన్ సుబ్బారావు , యువ నాయకులు నె ట్టెం శివరాం , శ్రీరా%శీ% ధనుంజయ చినబాబు ఆధ్వర్యం లో పట్టణం నుండి తిరుమలగిరి గ్రామం వరకు పాద యాత్ర చేపట్టటం జరిగింది. మొదటిగా బంగారపు కొ ట్ల సెంటర్ వద్ద గల విఘ్నేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వద్దకు చే రుకొని ముస్లిం పెద్దలతో మరియు క్రైస్తవ పెద్దలతో ప్రత్యేక ప్రార్థనలు చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించి పాదయాత్ర ప్రారంభిం చడం జరిగింది. యువగళం నినాదాలతో పాదయాత్ర తిరుమలగిరి చేరుకుని అక్కడి నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు తీసుకొని నారా లోకేష్ పాద యాత్ర విజయవంతం కావాలని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ, మండల ,నియోజకవర్గ, జిల్లా ,రా ష్ట్ర స్థాయి నాయకులు, మహిళలు, అభిమానులు,సా నుభూతిపరులు,యువకులు పాల్గొన్నారు.

## డివిజనల్ పి ఆర్ ఓ వి వి రామిరెడ్డి కు ఉత్తమ పబ్లిసిటీ అధికారిగా ప్రశంసాపత్రం.. రామిరెడ్డి అభినందించిన జిల్లా కలెక్టర్




అమలాపురం జనవరి 27 ప్రజాపాలన ప్రతినిధి: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం డివిజనల్ పౌర సంబంధాల అధికారి వివి రామిరెడ్డి, కలెక్టర్ హిమాన్సు శుక్లా మరియు ఎంపీ అనూరాధ చేతు మీదుగా ప్రశంసా పత్రం గురువారం అందుకున్నారు. 74 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిఎంసి బాలయోగి క్రీడా ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమలాపురం డివిజనల్ పౌర సంబంధాల అధికారి వివి రామిరెడ్డి కు ఉత్తమ పబ్లిసిటీ అధికారిగా ప్రశంసా పత్రం అందజేశారు. ఆయన 1990 డిసెంబర్ మాసంలో ప్రభుత్వం సర్వీస్ లో పబ్లిసిటీ అసిస్టెంట్ గా విధులలోనికి చేరారు ఈయన 15 సంవత్సరాల పాటు కాకినాడ రాజమహేంద్రవరాలలో పనిచేసి ఏపీ ఆర్వో గా పదోన్నతి పొంది 17 సంవత్సరాలు మచిలీపట్నం, రంపచోడవరం, కాకినాడల్లో పనిచేసి తదుపరి డివిజనల్ పిఆర్ఓ గా 2021లో పదోన్నతి పొందారు. తరువాత రాజమహేంద్రవరంలో పనిచేస్తూ..ఇటీవల జిల్లాల విభజనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్క ర్ కోనసీమ జిల్లాకు బదిలీ అయ్యారు. రామిరెడ్డి ఇప్పటివరకు 32 సంవత్సర కాలం సర్వీస్ పూర్తి చేశాస్తూ..తన విధి నిర్వహణలో భాగంగా ప్రభుత్వం పరంగా ప్రజలకు చేస్తున్న సేవలు, సంక్షేమ పథకాలు గాని మరియు ఇతర ప్రజలకు ఉపయోగపడే విషయాలను తన అనుభవాన్ని జోడిస్తూ ప్రజలకు అర్థమయ్యే రీతిగా, ప్రభుత్వ పబ్లిసిటీ అధికారిగా పై అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు వద్ద మంచి మన్నలను పొందారు. రామిరెడ్డి ఉత్తమ పబ్లిసిటీ అధికారిగా ప్రశంసాపత్రం అందుకున్న సందర్భంగా ఆయనను పలువురు అధికారులు మరియు బంధుమిత్రులు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున అభినందించారు.

## యువగళంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బండారు



నరసాపురం, జనవరి 27 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ శుక్రవారం చిత్తూరు జిల్లా కుప్పం నుండి ప్రారంభించిన యువగళం పాదయాత్రలో నరసాపురం మాజీ శాసనసభ్యుడు బండారు మాధవ నాయుడు జిల్లా నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి, ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, మాజీ మంత్రులు పత్తిపాటి పుల్లారావు, పీతల సుజాత, ఎమ్మెల్సీ అంగర రామ్మోహనరావు, బడేటి చంటి, బూరుగుపల్లి శేషారావు, వలవల బాబ్జీ, పాందువ్వ శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కోనసీమ జిల్లాలో విజిలెన్స్ దాడులు.. వేంకటేశ్వర ఫర్టిలైజర్స్ దుకాణం పై కేసు నమోదు




రావులపాలెం జనవరి 26 ప్రజాపాలన ప్రతినిధి.:శుక్రవారం విజిలెన్స్ అధికారులు బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం రావులపాలెం మండలములోని ఈతకోట గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర ఫర్టిలైజర్స్ దుకాణంను తనిఖీ సీజ్ చేసారు. డైరెక్టర్ జనరల్ డా. ఎస్. బి. బాగ్చి, ఐ.పి.ఎస్., వారి ఆదేశాల మేరకు ఎస్.పి. శ్రీ పి.వి.రవి కుమార్, ఐ.పి.ఎస్., గారి ఆద్వర్యంలో విజిలెన్స్ అధికారులు, వ్యవసాయ శాఖ, లీగల్ మెట్రాలజి అధికారులతో కలిసి డా బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని రావులపాలెం మండలములోని ఈతకోట గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర ఫర్టిలైజర్స్ దుకాణంను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు అచ్చట గల స్టాక్ నిల్వలలో వ్యత్యాసములు వున్నందున మరియు గరిష్ట అమ్మకపు ధర కన్న ఎక్కువ ధరకు అమ్మకము చేయుట వలన మండల వ్యవసాయ అధికారి, రావులపాలెం వారు సదరు షాపు పై 6-ఏ క్రింద కేసు నమోదు చేసి రూ 69,015/-లు విలువ గల సుమారు 6.315 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేసియున్నారు మరియు సదరు షాపు నందు క్రిభ్కో యూరియా గరిష్ట అమ్మకపు ధర రూ 266.50 వుండగా రూ 300/- లకు అమ్మకము చేయుట గుర్తించిన లీగల్ మెట్రాలజి అధికారులు ఒక్క కేసు నమోదు చేసియున్నారు. ఈ తనిఖీలలో కార్యాలయ ఇన్స్పెక్టర్లు సత్యకిషోర్, తాసీల్దార్ విజయకుమార్ మరియు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## ఘనంగా ఎలక్ట్రిషన్ డే వేడుకలు



జగ్గయ్యపేట జనవరి 27 ప్రజా పాలన ప్రతినిధి ఎల క్ట్రిషన్ డే సందర్భంగా పట్టణంలోన డిపో సెంటర్ సా మినేని విశ్వనాథం కార్మిక నగర్ నందు పట్టణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యా ల యం నందు ఎలక్ట్రిషన్ డే సందర్భంగా ఎలక్ట్రిషన్ అసోసియేషన్ వారు నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ నియోజ క వర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను పా ల్గొన్నారుఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రపంచానికి వెలుగును ఇచ్చిన మహనీయుడు థామస్ అ ల్వా ఎడిసన్ గారు అని అన్నారు,ప్రపంచంలో ఎలక్ట్రి షన్ లేకుండ ఎవ్వరు కూడా ఏ పని చెయ్యలేరు అని ఎలక్ట్రిషన్ పని అనేది ఎంతో గౌరవప్రదమైన వృత్తి అ లాంటి ఎలక్ట్రిషన్ కు సమాజంలో మంచి పేరు ఉంది అని తెలిపారు,ఎలక్ట్రిషన్స్ అందరూ కూడా పూర్తి భ ద్రతో జగర్తలు వహించి మీ కుటుంబనికి రక్షణగా ఉం డాలని కోరారు అలాగే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్నివేళలా మీకు సహాయసహకారాలు అందిస్తుంది . నియోజకవర్గంలో త్వరలో 11 ఫార్మా కంపెనీలు రా బోతున్నాయని ఆ కంపెనీలలో స్థానికంగా ఉన్న ఎల క్ట్రిషన్స్ వారికి ప్రాధాన్యత ఇచ్చేలా కంపెనీ యాజమా న్యాలతో మాట్లాడతానని తెలిపారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర,వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం ,కౌన్సిలర్లు వట్టెం మనోహర్,తన్నీరు నాగేంద్ర,దువ్వల రామకృష్ణ,బీసీ విభాగం అధ్యక్షులు గుంజా లక్ష్మణ, శీను,తదితర కోశాధికారులు గౌరవ సలహాదారులు, సెక్రటరీలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎలక్ట్రిషియన్స్ డే వేడుకలు



నందిగామ జనవరి 27 ప్రజా పాలన ప్రతినిధి ఎలక్షన్ లేని పురస్కరించుకొని పట్టణంలో ఉన్న ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అందరూ ఎలక్ట్రికల్ ఎలక్ట్రిషన్ డేని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ హాజరైముందుగా థామస్ ఆల్వా ఎడిషన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించా రు అనంతరం యూనియన్ పతాకాన్ని శాసనసభ్య లు ఆవిష్కరించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రైవేట్ ఎలక్ట్రిషియన్స్ సమస్యలను ప్రభు త్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చే యనున్నట్లు తెలిపారు, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్ర జల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు,ఎమ్మెల్యేని యూనియన్ సభ్యులు ఘనంగా సత్కరించారుఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మ హమ్మద్ మస్తాన్, పి పి రంగా, కార్పొరేషన్ డైరెక్టర్ వీ సం దుర్గారావు, కౌన్సిలర్లు మారం అమరయ్య, పా కాలపాటి కిరణ్, గద్దె శేషు కుమారి, యూనియన్ అ ధ్యక్షులు ఇంటిమాల ఆనంద్, సభ్యులు షేక్ కరీము ల్లా, యార్లగడ్డ కిషోర్, కనగాల సురేష్ తదితరులు పా ల్గొన్నారు

## ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు ఎదగాలి



నూజివీడు ప్రజా పాలన ప్రతినిధి: ఆత్మ విశ్వాసంతో పరీక్షలకు సంసిద్దులు కావాలని ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపునందుకుని విద్యార్థిని, విద్యార్థులు కార్యోన్ముఖులు కావాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిపూడి రాజశేఖర్ అన్నారు. దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న పరీక్షా పె చర్చా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్థులతో ముఖాముఖీ కార్యక్రమంను నూజివీడు కొత్తూరు కుమార్ పబ్లిక్ స్కూల్ నందు దృశ్య మాద్యమం ద్వారా విద్యార్థులు ప్రత్యక్షముగా విక్షించారు.పరీక్షలకు హాజరయ్యే 8,9,10 తరగతుల విద్యార్థులలో వత్తిడికి లోనుకాకుండా మానసిక స్థయిర్యాన్ని నింపే విధంగా పరీక్షా పె చర్చా కార్యక్రమాలను ప్రధాని మోదీ స్వీయ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కుమార్ విద్యాసంస్థల అధినేత పి.వి. కుమార్, బిజెపి జిల్లా కార్యదర్శి శివరాజు వసుందరదేవి, కార్యక్రమ అసెంబ్లీ ఇంచార్జ్ మాగంటి వాసు, జిల్లా కార్యవర్గ సభ్యుడు అనుమాల నాగేశ్వరరావు, పట్టణ బిజెపి అధ్యక్షుడు దోసపాటి జనార్దన్,ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు అంబటి మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓక్లాండ్ స్కూల్ లో వైభవోపేతంగా వసంత పంచమి వేడుకలు...




పల్నాడు జిల్లా. నరసరావుపేట: జనవరి 27 (ప్రజా పాలన ప్రతినిధి): నరసరావుపేట పట్టణంలో వినూత్న విద్యా విధానానికి శ్రీకారం చుట్టిన ఓక్లాండ్ పాఠశాల నందు గురువారం వసంత పంచమి పురస్కరించుకొని చదువుల తల్లి శ్రీ సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా పాఠశాల చైర్మన్ కంకణంపాటి హనుమంతరావు మాట్లాడుతూ వసంత పంచమి రోజున శ్రీ సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించటం తమ పాఠశాలలో వస్తుందని అమ్మవారి పుట్టిన రోజున విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయిస్తే ఉత్తమశ్రేణిలో విజయాలు వశమవుతాయని తెలిపారు. అదేవిధంగా 2023 2024 విద్యాసంవత్సరానికి అడ్మిషన్ల లాంఛనంగా ప్రారంభోత్సవం జరిగాయని అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు వైదిక బ్రాహ్మణుల చేత తల్లిదండ్రుల సమక్షల అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించామని తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల అధ్యాపకులకు ఇతర సిబ్బందికి విద్యార్థులు తల్లిదండ్రులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశామన్నారు. తమ పాఠశాల నందు ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్లే స్కూల్ నుంచి పదవ తరగతి వరకు విద్యాబోధన జరుగుతుందని పేర్కొన్నారు నూతన విద్యా విధానంలో నిష్ణాతులైన అధ్యాపకుల చేత విద్యను అందిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కంకణంపాటి నాగేశ్వరరావు ప్రిన్సిపాల్ కే రమ్య డీన్ కే యజ్ఞ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో రైటర్ పద్మభూషణ్ మూవీ టీం సందడి



విజయవాడ, ప్రజా పాలన ప్రతినిధి: రైటర్ పద్మభూషణ్ మూవీ టీం విజయవాడలో సందడి చేసింది. ఫిబ్రవరి 3 న ఈ సినిమా రిలీజ్ కాబోతున్న నేపథ్యంలో మూవీ ప్రమోషన్ లో భాగంగా నగరానికి వచ్చిన చిత్ర యూనిట్ విజయవాడలోని ఓ హోటల్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో హీరో సుహాస్ మాట్లాడుతూ రైటర్ పద్మభూషణం చిత్రం కుటుంబ సమేతంగా చూడదగ్గదని .ఈ చిత్రంలో ఫన్ , ఫ్యామిలీ, సెంటిమెంట్, కామెడీ, ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయని చెప్పారు. ఈ చిత్రం మొత్తం విజయవాడలోనే షూట్ చేశామని షూట్ చేసే సమయంలో కొంతమంది ఇబ్బంది పెట్టిన విజయవాడ వాసులు తనకు ఎంతో సపోర్ట్ చేశారని అన్నారు. కుటుంబ సమేతంగా ప్రతి ఒక్కరు ఈ సినిమాని ఆదరించాలని ఆమె కోరారు డైరెక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ తాను విజయవాడలోనే పుట్టానని, హీరో సుహాస్ కూడా విజయవాడ వాసి కాబట్టి ఈ చిత్రాన్ని విజయవాడలో తీశామని చెప్పారు. ఈ చిత్రంలో నటించిన హీరోయిన్స్ ఇద్దరు విజయవాడ అమ్మాయిలే అని అన్నారు. కుటుంబ సమేతంగా ఈ చిత్రాన్ని అందరూ చూడాలని కోరారు. శుక్రవారం %+%3 థియేటర్లో ప్రీమియర్ షో ని వేశామని చెప్పారు. నేటి నుంచి వారం రోజులపాటు ప్రీమియర్ షోస్ నిర్వహిస్తున్నామని 27వ తేదీ విజయవాడ, 28 గుంటూరు, 29 భీమవరం 30 కాకినాడ 31 వైజాగ్ 1వతేదీ హైదరాబాద్ లో ప్రీమియర్ షోస్ వేస్తున్నట్లు తెలిపారు.

## నిరుద్యోగులకు ఉచిత శిక్షణ తరగతులు

నరసాపురం, జనవరి 27 (ప్రజాపాలన ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏపీఎస్ఎస్.డిసి ఆద్వర్యంలో నరసాపురం నియోజకవర్గంలోని పెదమైనవానిలంక డిజిటల్ భవనంలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ సెంటరు నందు ఉచితంగా అసిస్టెంట్ ఎలక్ట్రిషియన్ మరియు అసిస్టెంట్ ప్లంబర్ జనరల్ కోర్సులకు ఆసక్తిగల యువతీ యువకుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నదని నరసాపురం సబ్ కలెక్టర్ ఎం. సూర్యతేజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ ఉచిత నైపుణ్య అభివృద్ధి శిక్షణా తరగతుల కొరకు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేయించుకోవాలని మిగిలిన వివరాల కొరకు 9666771746, 798 140 8883. ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సబ్ కలెక్టర్ తెలిపారు.

## మెగా జాబ్ మేళా"ను ప్రారంభించిన ఎమ్మెల్సీ మొం డితోక అరుణ్ కుమార్






నందిగామ జనవరి 27 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలోని కె.వి.ఆర్ కళాశాలలో ఎమ్మెల్యే డాక్టర్ మొం డితోక జగన్ మోహన్ రావు ఆధ్వర్యంలో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ %౮% సి.డాప్ %౮% డిస్ట్రిక్ ఎంప్లా యిమెంట్ ఎక్స్చేంజ్ ల సంయుక్త పర్యవేక్షణలో ఏర్పా టుచేసిన మెగా జాబ్ మేళా ను శాసనమండలి సభ్యు లు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ శుక్రవారం ప్రారంభించారుఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ నందిగామ ప్రాంత నిరుద్యోగులు,యువతీయు వకు లు, విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిం చాలనే లక్ష్యంగా పనిచేస్తున్నామని, అందులో భాగం గానే మెగా జాబ్ మేళా ఏర్పాటు చేయడం, అదేవిధం గా పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం లాంటి కార్యక్రమాలను చేపట్టామని చెప్పారు, తాము ప్రాతినిధ్యం వహిస్తున్న నందిగామలో రాజకీయాలకు అతీతంగా నిరుద్యోగు లు, యువతీ యువకుల భవిష్యత్తును దృష్టిలో ఉం చుకొని వారు ఉన్నతంగా జీవించాలనే వారికి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నామన్నారు, రానున్న గ్రామ సచివాలయ ఉద్యోగాలకు కూడా కోచింగ్ సెంటర్ ఏ ర్పాటు చేస్తామని, అదేవిధంగా ఉద్యోగాలకు హాజర య్యే నిరుద్యోగులకు సాఫ్ట్ స్కిల్ కమ్యూనికేషన్ సెం టర్ ఏర్పాటుకు కూడా ఆలోచన చేస్తున్నట్లు తెలిపా రు, ఉద్యోగం చిన్నదా- పెద్దదా, వేతనం ఎక్కువ- త క్కువ అనే బేధాలు లేకుండా ముందు ఒక ఉద్యోగిగా అడుగు వేయాలని, దీనినే భవిష్యత్తులో మరింత గొ ప్పగా తీర్చిదిద్దుకునే అవకాశంగా మలుచుకోవాల న్నారు, ఇంటర్వ్యూలలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు సాయంత్రమే ఆఫర్ లెటర్లు ఇవ్వటం జరుగుతుంద న్నారు, ఈ మెగా జాబ్ మేళాలో దాదాపు 30 కం పె నీలు పాల్గొని తమ తమ ప్రాజెక్టుల అవసరాలకు త గ్గట్టుగా అభ్యర్థులను ఎంపిక చేస్తున్నాయన్నారు, వి ద్యార్థుల భవిష్యత్తు కోసం జాబ్ మేళా ను ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్న కెవిఆర్ కళాశాల అధ్యాపకులు వాసు దేవరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుఈ కా ర్యక్రమంలో ఏసిపి నాగేశ్వర్ రెడ్డి, ఆర్డీవో రవీంద్ర, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ ప్రతినిధులు నరేష్, కిరణ్, సువర్ణ రాజు, కెవిఆర్ కళాశాల ప్రిన్సిపల్ రాయప్ప, చైతన్య కళాశాల అధినేత అమరనేని రమేష్, నగర పంచా యతీ కౌన్సిల్ సభ్యులు- కోఆప్షన్ సభ్యులు, వైఎస్ఆ ర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో షార్ట్ ఫిలిం పోటీలు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : మధు ఫిలిం స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ మరియు ఏపీ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ సహకారంతో ఫిబ్రవరి 10, 11, 12 తేదీలలో మంగళగిరిలోని హ్యాపీ రిసార్ట్స్ రిక్రియేషన్లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ఔత్సాహిక లఘు చిత్ర నిర్మాతలకు షార్ట్ ఫిలిం కాంటెస్టును నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు అంబటి మధుమోహన్‌కృష్ణ తెలిపారు. నేటి యువత ఎంతో టాలెంట్‌ను ఉపయోగించి ప్రతిభాపాటవాల వేదికగా లఘు చిత్రాలను నిర్మిస్తున్నారని ఇటువంటి వారి ప్రతిభ వెలికితీసేందుకు షార్ట్ ఫిలిం కాంటెస్ట్ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రధమ బహుమతిగా రూ.50వేలు, ద్వితీయ బహుమతిగా రూ.30వేలు, తృతీయ బహుమతిగా రూ.20వేలు, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ కెమేరామెన్, ఉత్తమ సంగీత దర్శకుడు, ఉత్తమ నటుడు, ఉత్తమ నటిలకు ఒక్కొక్కరికీ రూ.5వేలు ప్రోత్సాహక నగదు బహుమతులు ఇస్తున్నట్లు తెలిపారు. షార్ట్ ఫిలిం కాంటెస్ట్‌లో పాల్గొనేవారు ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించి ధరఖాస్తు చేసేందుకు ఫిబ్రవరి 5 ఆఖరు తేదీగా నిర్ణయించామన్నారు. ఈ లఘు చిత్ర నిర్మాతలు పాటించాల్సిన నిబంధనలు వివరిస్తూ షార్ట్ ఫిలిం నిడివి పది నిమిషాలకు మించకూడదన్నారు. కుల, మతాలకు అతీతంగా అశ్లీలతకు తావులేకుండా సందేశాత్మకమైన ఫిల్మ్‌లు ఏదైనా పంపించవచ్చునిచెప్పారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిగ్‌బాస్ కంటెస్ట్, బ్లాక్ స్టార్ సాల్మన్ షానీ మాట్లాడుతూ ప్రతిభ ఆధారంగా విజేతలను ఎంపిక చేయడం హర్షణీయమన్నారు. ఇటువంటి సదవకాశాన్ని ఔత్సాహికులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలునిచ్చారు. అనంతరం షార్ట్ ఫిలిం కాంటెస్ట్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. విలేకరుల సమావేశంలో కమిటీ సభ్యులు హెచ్.వి.ఆర్.ఎస్.ప్రసాద్, దొంతాల ప్రకాష్, నందివాడ నాని, కిరణ్ నందివాడ, దిలీప్‌రాజా, తదితరులు పాల్గొన్నారు. ఈ వివరాలను పొందడానికి హెల్ప్ లైన్ నంబరు 9848295555, 9291193333 నంబర్ల నందు సంప్రదించాలని, పోటీలకు చిత్రాలను మధు ఫిలిం స్టూడియోస్ లిమిటెడ్ ఎట్‌ది రేట్ ఆఫ్ జి మెయిల్.డాట్‌కామ్‌కు పంపించాలని నిర్మాతలు సూచించారు.

## వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం: బొమ్మిడి నాయకర్



నరసాపురం, జనవరి 27 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యంగా నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన జనంలోకి జనసేన కార్యక్రమాన్ని రెండవరోజు శుక్రవారం నరసాపురం నియోజకవర్గంలోని చిట్టవరం గ్రామంలో నిర్వహించారు. జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, నియోజకవర్గ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి గ్రామంలోని ప్రతీ ఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమ గ్రామంలో మూడు తూములు, ఐదు తూముల గేట్లకు సరైన మరమ్మత్తులు చేపట్టని కారణంగా కొద్దిపాటి వర్షానికే తూముల్లోని నీరు పంట పొలాల్లోకి వెళ్లి పొలాలు నీట మునుగుతున్నాయని, గ్రామంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని గ్రామ ప్రజలు త్రాగునీటి కోసం పక్క గ్రామాలకు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందని, గ్రామంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేని కారణంగా తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు నాయకర్ కు తెలిపారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ గత మూడున్నర ఏళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ప్రభుత్వం లాకులు, తూముల నిర్వహణ గాలికి వదిలిన కారణంగా రైతులు తమ పంట పొలాలు మునిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిపై జనసేన పార్టీ పోరాడుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జక్కం బాబ్జి, ఆకన చంద్రశేఖర్, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవలనాని, వాతాడి కనకరాజు, బందెల రవీంద్ర, గుబ్బల మార్రాజు, కోపల్లి శ్రీను, తోట నాని, పైడికొండల కృష్ణ, పోలిశెట్టి నళిని, చల్లా హేమ, పోలిశెట్టి బాబి, జడ్డు పుల్లారావు, బొక్కా నాగరాజు, కోళ్ల బాలాజీ, వింజమూరి రవి పలువురు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులను పరిశీలించిన మండల విద్యాశాఖ అధికారి బి బాలాజీ నాయక్




నందిగామ జనవరి 27 ప్రజా పాలన ప్రతినిధి వార్షిక తనిఖీలలో భాగంగా మండల పరిధిలోని అడవిరావులపాడు ప్రై మరీ పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా పా ఠశాల యొక్క రికార్డులు రిజిస్టర్లు త దితర డాక్యు మెంట్లను పరిశీలించారు దానితోపాటు నాడు నేడు కార్యక్రమంలోని పనులను కూడా పర్య వేక్షించారు త రగతిలోని విద్యార్థుల యొక్క హాజరు శాతం మధ్యా హ్నం భోజనం తనిఖీ చేశారు అనంత రం విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజ నం చేశారుఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గడ్డం నారాయ ణరావు ఇతర ఉపాధ్యాయుని ఉపా ధ్యాయులు కే పుష్పావతి సిహెచ్ మాధవరావు జ గ దీష్ తదితరులు పాల్గొన్నారు

## లోకేష్ పాదయాత్ర నిరాటంకంగా సాగాలి



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జనవరి 27 : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర నిరాటంకంగా కొనసాగాలని కోరుతూ ఆ పార్టీ యువ నాయకుడు వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ గ్రామాల్లో పర్యటిన్తూ పార్టీ శ్రేణులను ఉత్తేజ పరుస్తున్నారు.యువగళం పేరుతో వస్తున్న లోకేష్ ను అందరూ ఆదరించాలని చెబుతూ అతని చిత్రపటాన్ని పట్టుకొని ప్రచారం చేస్తున్నారు. 400 రోజులు 4000 కిలోమీటర్ల పాదయాత్ర జరుగుతుందని పేర్కొన్నారు. తొలిసారిగా కుప్పంలో అడుగు పెట్టిన లోకేష్ కు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పట్టడం పార్టీ పునర్ వైభవానికి సంకేతాలుగా అభివర్ణించారు. అయినప్పటికీ మధ్యలో అపస్తృతులు ఎదురైనప్పటికీ దాటిగా లోకేష్ పాదయాత్ర జరపటం ఆనందదాయకమన్నారు. నవీన్ జ్ఞానేశ్వర్ ఇచ్చిన పిలుపుమేరకు మండల పార్టీ శ్రేణులంతా హర్షం వ్యక్తం చేశారు.

## విష్ణుబొట్ల సూర్యనారాయణను పరామర్శించిన పూతబోయిన సాయిబాబు



కోడూరు మండలం విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన మాజీ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ విష్ణుబొట్ల సూర్యనారాయణ అనారోగ్య సమస్యలతో హాస్పటల్లో వైద్యం చేయించుకుని తమ స్వగ్రామమైన విశ్వనాథపల్లికి రావడంతో ఆయన స్వగృహానికి వెళ్లి విష్ణుభట్ల సూర్యనారాయణ ను పరామర్శించిన కోడూరు మండల మాజీ నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు పూతబోయిన సాయిబాబు.

## శ్రీ బద్రావతి సమేత భావనా ఋషి లక్ష్మీ గణపతి స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవము ఆహ్వానం







కోడూరు మండలంలో కోడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ భద్ర వతి భావన ఋషి స్వామివారి దేవాలయము నందు ది 27-01-2023 శుక్రవారం ఉదయం 8:15 నిమిషాలకు వేద పండితుల చేత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం మరియు హోమ కార్యక్రమాలు జరుగునుది 28-01-2023 శని వారం ఉదయం గం 6:9 ని లకు నూతన విగ్రహ ప్రతిష్ట మరియు కళ్యాణం కుంభవిషేకం శాంతి కళ్యాణం పండిత సత్కారములు జరుగునుగమనిక ఉదయం 11 గంటలకు ఆలయ ప్రాంగణము నందు అన్న సమారాధన జరుగును కావున భక్తులెల్లరు విచ్చేయ వలసినదిగా ఆలయ కమిటీ వారు పద్మశాలీయ భక్త బృందం వారుతెలియజేయుచున్నా రు.

## యువగళాన్ని విజయవంతం చేయండి: నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జనవరి 27 (ప్రజా పాలన ప్రతినిధి): యువగళాన్ని టీడీపీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు విజయవంతం చేయాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు.నరసరావుపేట పట్టణంలోని 10 వ వార్డ్ 60 అడుగుల రోడ్డులో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ రేపు కుప్పంలో యువగళం పాదయాత్రను ప్రారంభిస్తారన్నారు.అలాగే 27, 28, 29 తేదీల్లో కుప్పం నియోజకవర్గంలో పాదయాత్ర చేపడుతారని దాన్ని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.ఇక రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ చంద్రబాబు సీఎం కావాల్సిన అవసరం ఉన్నదన్నారు.వైసీపీ ప్రభుత్వం ప్రజలకు మాయ మాటలు చెప్పి దగా చేసిందని నాలుగు సంవత్సరాల పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమిలేదన్నారు.గ్రామాల్లో ఒక్క అభివృద్ధి పని చేయని అసమర్థ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని ప్రజలే తగిన బుద్ధి చెబుతారని తెలిపారు.మారుమూల ప్రాంతం కుప్పం నియోజకవర్గం చంద్రబాబు హయాంలోనే 30 సంవత్సరాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పూదోట రాయన్న,వేల్పుల సింహాద్రి యాదవ్,పూదోట పెద్దరాజు,గొట్టిపాటి చౌదరి బాబు,బండ్ల రామచంద్,గమ్మిడి సాంబశివరావు,కోటా హనుమంతరావు,జాస్తి చంద్రశేఖర్,దుర్గ గణేష్,కడియం కోటి సుబ్బారావు,గిద్దల వెంకటేశ్వర్లు,గుండాల సురేష్ బాబు,తిరుమలకొండ నరసింహారావు,మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి,పేరుపోగు దానం,కళ్యాణం రాంబాబు,దాసరి ఉదయ్ శ్రీ,కనుమూరి లక్ష్మి,పాపారావు,ముచ్చు వీరయ్య,చెన్నయ్య,తాళ్లూరి సత్యం,పుచ్చకాయల బసవేశ్వర రావు,మదీనా ఖాజా,మల్లికార్జున రావు,సునీల్ రాజు,బంగారం,రాయప్ప,బొప్పూడి శ్రీనివాసరావు,బొట్టు బాజీ,శ్రీనివాసరావు,సయ్యద్ భాష,ఖాజా,రమేష్,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'పఠాన్' బాక్సాఫీస్ షేక్ రూ.100కోట్లు



ఎన్నో వివాదాలతో దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన చిత్రం షారుక్ ఖాన్ 'పఠాన్'. ఓ వైపు బాయ్కాట్ అంటూ.. మరోవైపు బాక్సాఫీసును షేక్ చేసేలా టికెట్ల అడ్వాన్స్ బుకింగులు.. ఇలా వీటన్నిటీ మధ్య థియేటర్లలోకి వచ్చింది. దాదాపు ఐదేళ్ల విరామం తర్వాత.. భారీ అంచనాలతో వందకు పైగా దేశాల్లో దాదాపు ఏడు వేల స్క్రీన్లలో వచ్చిన ఈ చిత్రం తొలి రోజు నుంచే బాక్సాఫీస్ మందు అదరగొట్టింది. తొలి రోజే హాఫ్ సెంచరీ రూ. 55 కోట్ల వసూళ్లను సాధించిన ఈ చిత్రం రెండు రోజులు పూర్తయ్యేసరికి రూ.65-70కోట్లు అందుకుందని ట్రేడ్ వర్గాల సమాచారం. మొత్తంగా రెండు రోజుల్లో రూ.120కోట్ల వరకు అందుకుందని తెలిసింది.తొలి రోజే రికార్డు.. ఇకపోతే రూ.55కోట్ల వసూళ్లతో బాలీవుడ్లో తొలిరోజు హయెస్ట్ కలెక్షన్స్తో భారీ ఓపెనింగ్స్ను అందుకున్న తొలి సినిమాగా పఠాన్ నిలిచింది నిలిచింది. ఆ తర్వాత స్థానాల్లో కేజీయఫ్(హిందీ) రూ.53.95కోట్లు వార్(రూ.51.60కోట్లు) థగ్స్ ఆఫ్ ఇండియా(రూ.50.75కోట్లు) ఉన్నాయి.ఇకపోతే ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ను సిద్ధార్థ్ ఆనంద్ డైరెక్ట్ చేశారు. ఇందులో ఇండియన్ రా ఏజెంట్గా షారుక్ కనిపించారు. ఐఎస్ఐ ఏజెంట్ పాత్రలో దీపికా పడుకొణె కనిపించింది. బాలీవుడ్ భాయ్ సల్మాన్ ఖాన్ అతిథి పాత్రలో మెరిశారు. ఆయన నటించిన సీన్ సినిమాకే ప్రత్యేకంగా నిలిచిందట. భారతదేశంపై దాడికి ప్రణాళిక రచించిన ఓ ప్రైవేట్ ఏజెంట్ ప్రణాళికను పఠాన్ ఎలా ఎదుర్కొన్నాడనేదే ఈ సినిమా కథాంశం

## పవన్ డైరెక్టర్ కు ఫైనల్ గా హీరో దొరికాడు!



రీసెంట్ గా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన మూవీ భీమ్లానాయక్. మలయాళ హిట్ ఫిల్మ్ అయ్యప్పనుమ్ కోషియుమ్ ఆధారంగా ఈ మూవీని తెలుగులో రీమేక్ చేయడం దానికి త్రివిక్రమ్ స్క్రీన్ ప్లే డైలాగ్స్ సమకూర్చడం తెలిసిందే. రానా కీలక పాత్రలో నటించిన ఈ మూవీలో నిత్యామీనన్ సంయుక్త మీనన్ హీరోయిన్ లుగా నటించారు. గత ఏడాది ఫిబ్రవరిలో విడుదలైన ఈ మూవీ ఫ్యాన్స్ ని ఆకట్టుకుంది. బాక్సాఫీస్ వద్ద మంచి ఫిగర్లని నమోదు చేసింది.ఈ మూవీకి శ్రీవిష్ణు నారా రోహిత్ లతో అప్పట్లో ఒకడుండేవాడు చిత్రాన్ని తెరకెక్కించి మంచి పేరు తెచ్చుకున్న సాగర్ చంద్ర దర్శకత్వం వహించాడు. సినిమా విడుదలై నెలలు గడుస్తున్నా మరో హీరో ఈ దర్శకుడికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం లేదనే కామెంట్ లు వినిపించాయి. అయితే ఎట్టకేలకు సాగర్ చంద్రకు హీరో దొరికాడని తెలిసింది. తనే బెల్లంకొండ శ్రీనివాస్. అల్లుడు శీను మూవీ నుంచి ఇండస్ట్రీలో తెగ వైరల్ అయిన ఈ పేరు గత కొన్ని నెలలుగా వినిపించడం లేదు.కారణం తను నటించిన అల్లుడు అదుర్స్ ఫ్లాప్ కావడంతో పాటు ఛత్రపతి హిందీ రీమేక్. గత కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ ని వి.వి.వినాయక్ ఏక ధాటిగా చేస్తున్నారు. బాలీవుడ్ కు చెందిన పెన్ స్టూడియోస్ అధినేత జయంతిలాల్ గడ నిర్మిస్తుండటంతో సినిమా నెలలుగా ఆలస్యం అవుతూ వస్తోంది. ఎప్పటికీ పూర్తవుతుందో వినాయక్ కు అయినా తెలుసా అనే కామెంట్ లు ప్రస్తుతం వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో ఈ మూవీ కారణంగా గత కొన్ని నెలలుగా బెల్లంకొండ శ్రీనివాస్ లైమ్ లైట్ లో కనిపించడం లేదు. అతని గురించి టాలీవుడ్ లో కానీ సోషల్ మీడియాలో కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇదిలా వుంటే బెల్లంకొండ శ్రీనివాస్ ఫైనల్ గా ఛత్రపతి అండర్ ప్రొడక్షన్ లో వుండగానే భీమ్లానాయక్ డైరెక్టర్ సాగర్ చంద్రకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసింది. ఈ మూవీని 14 ప్లస్ రీల్స్ వారు నిర్మించబోతున్నారట. బెల్లంకొండ శ్రీనివాస్ సినిమా 14 ప్లస్ రీల్స్ వారి చేతికి రావడం ఆశ్చర్యమేనని ఇన్ సైడ్ టాక్.ఈ మూవీ స్టోరీ ఏంటీ?.. పాన్ ఇండియా మూవీ చేయబోతున్నారా?.. ఎప్పుడు అనౌన్స్ మెంట్ వుంటుంది అన్నది త్వరలోనే బయటికిరానుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మూవీతో అయినా బెల్లంకొండ శ్రీనివాస్ దర్శకుడు సాగర్ చంద్ర లైమ్ లైట్ లో నిలుస్తారా? అన్నది వేచి చూడాల్సిందే.

## పిల్ల జమీందార్ బ్యూటీని పెళ్లాడిన కేజీఎఫ్ నటుడు



శాండల్ వుడ్ నటుడు వశిష్ట సింహ.. కథానాయిక హరిప్రియ గురువారం నాడు శ్రీ గణపతి సచ్చిదానంద ఆశ్రమంలోని 'పౌండరీక రంగస్థల'లో వివాహం చేసుకున్నారు. ఈ జంట సంప్రదాయ దుస్తులు ధరించి తమ సహచర నటీనటులు.. కుటుంబ సభ్యులు.. కొద్దిమంది సన్నిహితుల సమక్షంలో పెళ్లి ప్రమాణం చేశారు.పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్న వశిష్ట సింహ 2013లో శాండల్ వుడ్ లోకి అడుగుపెట్టగా హరిప్రియ 2008లో కన్నడలో సినీఆరంగేట్రం చేసింది. వశిష్ట ఎన్ సింహ మైసూర్ వాసి. అతడు ఒక ఆశ్రమంలో పెళ్లి చేసుకోవాలనుకున్నారు.వశిష్ట సింహా - హరిప్రియ జంట కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఈ జంట కొన్ని వారాల క్రితం నిశ్చితార్థం చేసుకున్నారు. అప్పట్లోనేఈ జంట ఉంగరాలు చూపిస్తున్న ఫోటోలు కూడా మీడియాలో వైరల్ అయ్యాయి. సామాజిక మాధ్యమాల్లో బుధవారం హల్దీ వేడుక ఫోటోలను పోస్ట్ చేయగా వైరల్ అయ్యాయి. ప్రస్తుతం పెళ్లి ఫోటోలు వైరల్ అవుతున్నాయి.హరిప్రియ తెలుగులో 'తకిట తకిట' చిత్రంతో తెరంగేట్రం చేయగా.. నేచురల్ స్టార్ నాని నటించిన 'పిల్ల జమిందార్' లోను అద్భుత నటనతో ఆకట్టుకుంది. వెంకటేష్ 'నారప్ప'... 'ఓదెల రైల్వే స్టేషన్' చిత్రాలలో వశిష్ట సింహ నటించాడు. అయితే కేజీఎఫ్ లో కమల్ పాత్ర అతనికి గొప్ప గుర్తింపు ఖ్యాతిని తెచ్చి పెట్టింది. వశిష్ఠ ప్రస్తుతం కెరీర్ పరంగా బిజీగా ఉన్నారు.

## అమిగోస్ కోసం ధర్మక్షేత్రం సాంగ్!




కెరీర్ ప్రారంభం నుంచి కొత్త దర్శకులని కొత్త కథలని ప్రోత్సహిస్తూ సరికొత్త సినిమాలు చేస్తూ వస్తున్నారు నందమూరి కల్యాణ్ రామ్. సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా ప్రయోగాలు చేస్తూ వస్తున్న కల్యాణ్ రామ్ ఇటీవల కొత్త దర్శకుడు మల్లిడి వశిష్టని దర్శకుడిగా పరిచయం చేస్తూ టైమ్ ట్రావెల్ డ్రామాగా సెమీ పీరియాడిక్ డ్రామా బింబిసారలో నటించడం.. ఆ మూవీ సూపర్ హిట్ అనిపించుకోవడమే కాకుండా వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న ఇండస్ట్రీకి సరికొత్త జోష్ ని అందించింది.ఈ మూవీ తరువాత నందమూరి కల్యాణ్ రామ్ కథానాయకుడిగా నటించిన లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ అమిగోస్. రీసెంట్ గా బింబిసారతో సక్సెస్ ట్రాక్ లోకి వచ్చేసిన కల్యాణ్ రామ్ అదే జోష్ తో చేసిన సినిమా ఇది. టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ కంపనీ మైత్రీ మూవీ మేకర్స్ వారు అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ మూవీ ద్వారా రాజేంద్ర రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇందులో హీరో కల్యాణ్ రామ్ విభిన్నంగా సాగే మూడు పాత్రల్లో త్రిపాత్రాభినయం చేస్తున్నారు.గత సినిమాలకు పూర్తి భిన్నమైన కథతో రూపొందుతున్న ఈ మూవీపై ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటి వరకు చేయని సరికొత్త కథ నేపథ్యంలో రూపొందిన సినిమా ఇది. ఇంత వరకు విడుదల చేసిన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. దీంతో ఇప్పటికే ఈ మూవీ థియేట్రికల్ నాన్ థియేట్రికల్ బిజినెస్ పరంగా టేబుల్ ప్రాఫిట్ లోకి వెళ్లినట్టుగా ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.అషికా రంగనాథన్ హీరోయిన్ గా పరిచయం అవుతున్నఈ మూవీని ఫిబ్రవరి 10న భారీ స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు. మూడు విభిన్నమైన క్యారెక్టర్ లలో కల్యాణ్ రామ్ నటిస్తున్న ఈ మూవీ ప్రమోషన్స్ ని ఇప్పటికే మేకర్స్ ప్రారంభించారు. ఈ మూవీ కోసం 1992లో నందమూరి బాలకృష్ణ నటించిన ధర్మక్షేత్రం మూవీలోని ఎన్నో రాత్రులొస్తాయి గానీ.. అంటూ సాగే రొమాంటిక్ మెలోడీ సాంగ్ ని రీమిక్స్ చేస్తున్నారు. ఈ పాటను సెకండ్ సింగిల్ గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ ఫ్యాన్స్ తో కల్యాణ్ రామ్ మాట్లాడుతున్న ఓ వీడియోని వదిలిన విషయం తెలిసిందే.గురువారం సాయంత్రం 5:09 నిమిషాలకు అనౌన్స్చేశారు. అంతే కాకుండా ఈ లిరికల్ వీడియోని జనవరి 29న సాయంత్రం 5:09 నిమిషాలకు విడుదల చేస్తామని ప్రకటించారు. ఈ పాట అమిగోస్ మూవీకి ప్రధాన హైలైట్ గా నిలవనుందని తెలుస్తోంది. ఒకే రకంగా వున్న ముగ్గరు వ్యక్తుల జీవితాల నేపథ్యంలో సాగే చిత్రమైన కథగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. కల్యాణ్ రామ్ కెరీర్ లోనే తొలి సారి ట్రిపుల్ రోల్ లో నటిస్తున్న ఈ మూవీకి జిబ్రాన్ సంగీతం అందిస్తుండగా సౌందరరాజన్ సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు.

## సంక్రాంతి హీరోయిన్ పెళ్లి ప్లాన్స్



మొన్న సంక్రాంతికి వాల్తేరు వీరయ్య మరియు వీర సింహారెడ్డి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముద్దుగుమ్మ శృతి హాసన్. సీనియర్ స్టార్ హీరోయిన్స్ కు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా ఈ అమ్మడు పేరు దక్కించుకుంది. కేవలం తెలుగు లో మాత్రమే కాకుండా ఇతర భాషల్లో కూడా ఈ అమ్మడు నటిస్తూ బిజీ బిజీగా ఉంది.ఒక సూపర్ స్టార్ కూతురు అయినా కూడా ఈమె కెరీర్ మొదటి నుండి కూడా ఒక సాధారణ హీరోయిన్ మాదిరిగానే సాగింది. తన తండ్రి స్టార్డమ్ ఉపయోగించుకోకుండా ఇండస్ట్రీలో మంచి పేరు దక్కించుకున్న అతి కొద్ది ముద్దుగుమ్మల్లో శృతి హాసన్ ఒకరు అనడంలో సందేహం లేదు. ఇక ఈమె ప్రేమ విషయాన్ని.. ఇతర విషయాలను ఎప్పటికప్పుడు చెబుతూనే వస్తోంది.హీరోయిన్ గా వరుసగా సినిమాలు చేస్తున్న శృతి హాసన్ గత కొన్నాళ్లుగా డూడుల్ ఆర్టిస్టు అయిన శాంతను హజారిక తో ప్రేమలో ఉన్న విషయం తెల్సిందే. ఇద్దరు ప్రస్తుతం సహజీవనం కూడా సాగిస్తున్న విషయం తెల్సిందే. ఇటీవల శాంతను గురించి పదే పదే పోస్ట్ లు పెడుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. శృతి హాసన్ సన్నిహితుల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం ఈ ఏడాది లోనే పెళ్లి ఉండబోతుందట. శృతి హాసన్ మరియు శాంతను హజారికల వివాహానికి రెండు వైపుల కుటుంబ సభ్యులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. దాంతో సాధ్యమైనంత త్వరగా పెళ్లి జరిగే అవకాశాలు ఉన్నాయి. శృతి హాసన్ పెళ్లి తర్వాత కూడా ఇండస్ట్రీ లో కెరీర్ ను కంటిన్యూ చేసే అవకాశాలు ఉన్నాయి.

## నేను ఎలా ఉన్నా అందంగా ఉంటాను!: షారూఖ్



'పఠాన్' రిలీజ్ ముందు కింగ్ ఖాన్ షారూఖ్ తన అభిమానులతో ప్రశ్నోత్తరాల సెషన్ లో పాల్గొన్నాడు. ఈ సెషన్ కి ఒక అంతరాయం కలిగించి స్మార్ట్ గా తెలివైన ముగింపుని ఇచ్చాడు. రిలీజ్ దేకి ఒక రోజు ముందు పఠాన్ నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిల్మ్స్ దీపికా పదుకొణె నటించిన ప్రమోషనల్ వీడియోని విడుదల చేయగా అది వైరల్ గా మారింది. ఈ వీడియోకి రకరకాల కామెంట్లు వచ్చి పడ్డాయి. మార్ఫింగులు వైరల్ అయ్యాయి.2012లో ఫిల్మ్ ఫేర్ అవార్డ్స్ నుండి షారూఖ్ ఖాన్ ముఖ చిత్రాన్ని దీపిక పదుకొనే తాజా వీడియో లేదా ఫోటోకి మార్ఫ్ చేసి నెటిజనులు 'ఫెమ్మే ఫాటేల్' అంటూ నవ్వుతున్న ఎమోజీలు షేర్ చేసారు. అటుపై షారుఖ్ ఖాన్ -దీపికా పదుకొణెలపై విపరీతమైన ట్రోలింగ్ సాగింది. కానీ ఇవేవీ పట్టనట్టుగా ఇప్పుడు కింగ్ ఖాన్ రెట్టించిన ఉత్సాహంతో దీపికతో కలిసి పఠాన్ గా తిరిగి థియేటర్లలోకి వచ్చాడు.అయితే సామాజిక మాధ్యమాల్లో తన లేడీ గెటప్ షేరింగ్ ని వీక్షించిన షారూఖ్.. దానికి అంతే ఫన్నీగా జవాబిచ్చాడు. "అరెరే..ఇది నేను.. లేడీ వేషంలో ఉన్నాను.. అన్ని అవతారాల్లోను నేను ఆకర్షణీయంగా ఉంటానని నాకు తెలుసు. కానీ మీరు నా స్నేహితురాలి(దీపిక)ని బాగా చూసుకోవాలి. నిన్ను(దీపిక) తప్పుదారి పట్టించినందుకు క్షమాపణలు. షారుఖ్ ఖాన్ - 1.. ట్రోల్ - 0" అంటూ ఖాన్ రిప్లయ్ ఇచ్చాడు.షారుఖ్ ఖాన్ ఇప్పుడు రెట్టించిన ఆనందోత్సాహంతో ఉన్నాడు. దానికి ఒక సముచిత కారణం ఉంది. జీరో మూవీ డిజాస్టర్ అయ్యాక నాలుగు సంవత్సరాలలో మొదటి ప్రయత్నం- పఠాన్. సుదీర్ఘ విరామం తర్వాత కంబ్యాక్ ని ఘనంగా చాటాలని ఖాన్ ఎంతో తపించి పని చేసారు. ఇప్పటికే ఓపెనింగ్ వీకెండ్ హౌస్ ఫుల్స్ అన్న టాక్ వినిపిస్తోంది.ఈ చిత్రానికి సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్లు ఇప్పటికే మొదటి రోజు దాదాపు 4 లక్షల టిక్కెట్లు అమ్ముడయ్యాయి. డే వన్ లో 100 కోట్ల గ్రాస్ వసూళ్లు తెస్తుందని ట్రేడ్ అంచనా వేస్తోంది. బాలీవుడ్ చార్ట్ లలో బాహుబలి: ది కన్క్లూజన్ - కేజీఎఫ్: చాప్టర్ 2 మాత్రమే మొదటి రోజు ఇంత భారీగా టిక్కెట్ ల విక్రయాలతో సంచలనాలు సృష్టించాయి. ఆ తర్వాత కింగ్ ఖాన్ పఠాన్ కి చోటు దక్కనుందని అంచనా వేస్తున్నారు.సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహించిన పఠాన్ లో షారుఖ్ ఖాన్-దీపికా పదుకొణె- జాన్ అబ్రహం ప్రధాన పాత్రలు పోషించారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com